కర్నూలు । నంద్యాల
వార్త
9 అక్టోబర్ , 2023 సోమవారం పేజీలు 4

# ఒక్క చాన్స్ అని జగన్.. రాష్ట్రాన్ని నాశనం చేశారు..!

**- మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు**



ఆదోని,అక్టోబరు 8,ప్రభాతవార్త
ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు అన్నారు. తెదేపా సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు ఆద్వర్యంలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా పట్టణంలో ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద చేస్తున్న రిలేనిరాహార దీక్షలు ఆదివారం 27వ రోజుకు చేరుకున్నాయి. బాబు కోసం మేము సైతం అంటూ వీరశైవ లింగాయత్,జంగమ సంఘం నాయకులు,గొరవయ్యలు సంఘీభావం తెలిపి రిలేనిరాహార దీక్షల్లో కూర్చున్నారు. ఈ సందర్భంగా మీనాక్షినాయుడు మాట్లాడుతూ చంద్రబాబును రూ.3వేల కోట్ల అవినీతి,రూ. 370కోట్ల అవినీతి,రూ.270కోట్ల అవినీతి అని బౌవ్..బౌవ్..అంటున్నారని ఇప్పుడు పార్టీ అకౌంట్‌కి వచ్చిన ఎలెక్టోరల్ బాండ్స్ నీ అవినీతి అంటూ భాద్యత లేకుండ మాట్లాడు తున్నారన్నారు. వైసిపి హయాంలో ఏ వర్గం కూడా సంతోషంగా లేదన్నారు. చంద్రబాబుపై పెట్టిన అక్రమ,తప్పుడు కేసులు న్యాయ స్థానాల్లో నిలబడవన్నారు. కేంద్రం నోటిఫికేషన్‌పై జగన్ నోరు మెదపడం లేదని న్యాయం తప్పకుండ జరుగుతుందన్నారు. దీక్షలో గూళ్యం శివరుద్రప్ప,విరుపాపురం కె విశ్వనాథ్, హనవాలు మల్లయ్య,కడితోట రమేష్,కన్య గణేష్,ఈ విశ్వనాథ్ గౌడ్, విరుపాక్షప్ప,కోట వీరభద్రస్వామి,గుడి పూజారి,మంజునాథ్,హనవాలు సిద్దలింగయ్య, హనవాలు వీరభద్రయ్యలు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కళ్యాణ్‌కుమార్, కరేగౌడ, కేఎంటి మల్లప్ప, కేఎంటి తాతప్ప, రామస్వామి, బుద్దారెడ్డి, రంగస్వామినాయుడు, మల్లికార్జున, శివ,హనవాలు భాష,వీరేష్, బాలాజీ, వెంకటేష్,రాజు,విరుపాపురం జయకుమార్ ,బ్రహ్మ,ఉరుకుందు,శివప్ప,గోవిందప్ప,ఎల్లప్ప ,బసవరాజు, నాగరాజు,వీరసేవ యూత్ తదితరులు పాల్గొన్నారు.

# నాటి తరానికి నేస్తం.. ఉత్తరం..!

- కనుమరుగవుతున్న తోకలేని పిట్ట!
- కానరాని సైకిల్ ట్రింగ్..ట్రింగ్ బెల్లు..
- పోస్ట్..పోస్ట్ అంటూ పోస్టుమెన్ అరుపులు మాయం..
- నాటి చారిత్రక విప్లవానికి నాంధిగా చరిత్ర పుటల్లో సువర్ణాక్షర లిఖితం తపాల శాఖ..
- నేటి తరానికి అవసరం లేక దూరమైన ఉత్తరం..
- చరవాణిల రాకతో ఉనికిని కోల్పోయిన ఉత్తరం..
- నేడు ప్రపంచ తపాల దినోత్సవం..



• వివరాలు 2లో



"తపాల అంటేనే ఏదో తెలియని అనుభూతి చెందుతారు నాటి తరం పెద్దలు..విప్లవాత్మక సాంకేతిక మార్పులతో విభిన్న పరిణామాలను సంతరించుకుని పారదర్శక ప్రజాసేవలతో ప్రజల్లోకి రోజు రోజుకు దూసుకు పోయిన తపాల శాఖ నాటి చారిత్రక విప్లవానికి నాంధిగా నిలిచింది.. ఎన్నటికీ వన్నె తగ్గని నాటి ఉత్తమమైన ఉత్తరం ప్రేయసీ ప్రియుల మధ్య మధుర సంబందాలకు వారధిగా, కుటుంబ సంబందాలకు నిలువెత్తు నిదర్శనంగా, నాటి తరానికి నమ్మకమైన నేస్తంగా ఉత్తరం ఉండేది..

కోసిగి, ప్రభాతవార్త :

- మత్తు ఇంజక్షన్ వేసుకుని ఒక యువకుడు మృతి
- ప్రిస్కిప్షన్ లేకుండా ఇష్టానుసారంగా మందుల అమ్మకాలు
- క్వాలిఫైడ్ పర్సన్ లేని 80% దుకాణాలు
- డ్రగ్ కంట్రోల్ అధికారులపై పెరుగుతున్న విమర్శలు



# కంట్రోల్ చేయలేని.. డ్రగ్ కంట్రోల్..!

కర్నూలు, ప్రభాతవార్త :

జిల్లాలో డ్రగ్స్ అమ్మకాన్ని నిబంధనల మేరకు కంట్రోల్ చేయడంలో జిల్లా డ్రగ్ కంట్రోల్ విభాగం ఫెయిల్ అయింది. శుక్రవారం ఒక యువకుడు మత్తు ఇంజక్షన్లు మోతాదుకు మించి వేసుకుని చనిపోయాడు. ప్రిస్కిప్షన్ లేకుండా ఇలాంటి మందులు ఎలా బయటకు వచ్చాయి అనే ప్రశ్న కన్నా... ముందు ఎన్ని దుకాణాలలో ఫార్మసీ కోర్సు చేసిన క్వాలిఫైడ్ పర్సన్స్ ఉన్నారు అనేది ప్రధాన ప్రశ్నగా విన్పిస్తోంది. జిల్లాలో 80% దుకాణాలలో ఫార్మసీ కోర్సు పూర్తి చేసిన క్వాలిఫైడ్ పర్సన్స్ లేరు అనేది బహిరంగ రహస్యం. ఆ విషయంలో డ్రగ్ కంట్రోల్ అథారిటీ విఫలమైందా లేకా తెలిసీ తెలియనట్లు ఉందా అనే విమర్శలున్నాయి. ఆ విభాగం మందుల దుకాణాలను ఒక క్రమ పద్ధతిలో తనిఖీ చేస్తుంది. సంవత్సరానికి ఒకటి లేదా రెండు పర్యాయాలు మాత్రమే తనిఖీ చేస్తుంది. అలా వెళ్లిన సమయంలో ఎన్ని తప్పులు ఉంటే అధికారులకు అంత లాభం అన్న చందంగా వ్యవహరిస్తూ నామమాత్రంగా కేసులు నమోదు చేస్తున్నారనే విమర్శలున్నాయి.

ఈ మధ్యకాలంలో ఒక డ్రగ్ ఇన్స్పెక్టర్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. మీడియా కథనాలు సైతం వచ్చాయి. ఆ ఇన్స్పెక్టర్‌ను కంట్రోల్ చేయడంలో ఉన్నతాధికారులు కూడా విఫలమైనట్లు చర్చ జరుగుతోంది. అందుకు కారణం సదరు ఇన్స్పెక్టర్‌కు ఒక మంత్రి అండదండలుండటమే కారణమని తెలుస్తోంది. జిల్లాలో మెడికల్ షాపులు, మెడికల్ ఏజెన్సీల సంఖ్య భారీగా ఉంది. జిల్లా మొత్తంలో 1300 మెడికల్ షాపులు ఉన్నాయి. కర్నూలు నగరంలో మాత్రమే దాదాపుగా 500 దుకాణాలు ఉన్నాయి. ఈ దుకాణాలను అధికారులు సంవత్సరానికి రెండుసార్లు విజిట్ చేస్తారు. మిగతా సమయంలో ఫిర్యాదులు వచ్చిన ఇతర అవసరాలు ఉంటే అధికారులు తనిఖీకి మాత్రమే వెళ్తారు కానీ... కేసులు నమోదు చేయారనే అపవాదు ఉంది. ముఖ్యంగా మెడకల్ షాప్‌లలో క్వాలిఫైడ్ పర్సన్ ఉండరు అనేది అందరికీ తెలిసిన విషయమే. మరి వాటిని డ్రగ్ ఇన్స్పెక్టర్లు ఎందుకు అనుమతి స్తున్నారు అనేది సమాధానం చెప్పలేని ప్రశ్న.

• వివరాలు 2లో



## మల్లన్నక్షేత్రంలో..
# అంతర్గత బదీలీలు.. గప్‌చుప్....?

: పలుకుబడి ఉంటే చాలు కదిలిచ్చే.. నాధుడే లేడు..!?
: స్థాన చలనం కల్పించండి స్వామి అంటున్నమరికొందరు ఉధ్యోగులు

**శ్రీశైల మల్లన్న క్షేత్రంలో అంతర్గత బదీలీలు అంతా గఫ్‌చుప్‌గా..? సాగిపోతున్నాయాని కొందరి ఉధ్యోగుల్లో చర్చానీయాంశంగా మారింది. పలుకుబడి ఉంటే చాలు మమ్మల్ని కదిలిచ్చేనాదుడే లేడని..? మరి కొందరు ఉధ్యోగులు మీనా మేషాలు లెక్కపెట్టుతున్నారని క్షేత్రంలో కోడై కూస్తున్నారు... ఏండ్ల తరబడి మాకు పధిలంగా ఉండే చోటే మేము పాతుకుపోతాం అంటూ కొందరు ఉధ్యోగులు మాట్లాడుకోవడం పలు విమర్శలకు తావిస్తుంది.**

శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్08, ప్రభాతవార్త :
క్షేత్రంలో కొన్ని విబాగాల్లో పనిబారంతో ఏండ్ల తరబడి మగ్గిపోతున్న మాకు అంతర్గత బదీలిలు అనేవి మాకు వర్ధించవా..? అని మరి కొందరు ఉధ్యోగులు వాపోతున్నారు. అంతర్గత బదీలీలు అంటే సుమా...! అయిన వారికి కంచాల్లో, కానివారికి విస్తారాకుల్లో అన్న చందంలా వద్దన జరుగుతుందని ఉధ్యోగులు భహిరంగంగానే చర్చించుకోవడం జరుగుతుంది. పలుకుబడి ఉన్నావారికి కోరుకున్న చోటే విధులు నిర్వర్తించేలా ఉత్తర్వులు జారిచేయడం పరిపాటిగా మారిందని గుసగుసలు వినబడుచున్నాయి.అంతర్గత బదీలీలు అనేవి క్షేత్ర పాలనాధికారి సమాలోచనలు బట్టి జరగాలి కాని ఇక్కడ విద్దూరంగా కొందరు ఉధ్యోగులు రాజాకీయ నాయకుల చలువతో కూడా అంతర్గత బదీలీలకు కేటాయింపులు జరుపుకోవడం జరుగుతుందని మరికొందరు ఉధ్యోగులు అవేదన వెల్లబుచ్చడం గమనార్హం.ఈ నేపధ్యాంలోనే దేవదాయ ధర్మదాయశాఖ కమీషనర్ ఇటివలి కాలంలో ఉత్తర్వులను జారిచేసారు.అ లేఖలో క్షేత్రంలో సహయ కార్యనిర్వహణాదికారి మొదలుకోని రికార్డు అసిస్టేంట్ వరకు,నాల్గవ తరగతి ఉధ్యోగులను,ఆవుట్ సోర్సింగు, కాంట్రాక్టు ఉధ్యోగులు వరకు కూడా ప్రతి మూడు నెలలకు ఒకసారి రోటేషన్ పద్దతిన అంతర్గత బదీలీలు నిర్వహించాలని దేవదాయశాఖ కమీషనర్ ఉత్తర్వులను వెల్లడిపరచడం జరిగింది.కమీషనర్ స్థాయిలో వెల్లడిపరచిన ఉత్తర్వులను సైతం తుంగలో తోక్కుతూ..? అంతర్గత బదీలీలు శ్రీశైలక్షేత్రంలో జరుగుతున్నాయని విమర్శలు వెల్లువేత్తుతున్నాయి. క్షేత్రం ఉధ్యోగుల అంతర్గత బదీలీల పర్వం పలుకుబడికి,సీఫారస్‌లకు ఎటువంటి తావులేకుండా ఉధ్యోగులందరికి అన్ని విభాగాల్లో దేవదాయశాఖ కమీషనర్ ఉత్తర్వులను అమలుపరాచాల్సిన అవసరం ఎంతైన ఉందని అంటున్నారు ఉధ్యోగులు.నూతనంగా భాధ్యతలు చేపట్టిన క్షేత్రపాలనాధికారి అంతర్గత బదీలీల విషయంలో పారధర్శకత పాటించి అన్ని విబాగాల్లో పనిచేస్తున్న అందరి ఉధ్యోగులకు సమ న్యాయమంగా అవకాశాలు కల్పించాలని క్షేత్రంలోని ఉధ్యోగులు కోరుతున్నారు.

# అంతటా..కరువే..!

- వానలు లేక ఎండుతున్న పంటలు
- పెరుగుతున్న ఎండ తీవ్రతలు
- హంద్రీ నదిలో అడుగంటిన నీటి వనరులు
- మోరాయిస్తున్న మంచి నీటి పథకాలు
- దిక్కుతోచని పరిస్థితుల్లో అన్నదాత





**ఎప్పుడూ ... లేనంతంగా కరువు పరిస్థితులు ఏర్పడ్డడంతో అన్నదాత విలవిల్లాడుతోంది. అంతటా కరువు ఛాయలు అలుముకున్నాయి. ఈ ప్రాంతం అంతా వర్షాదారంపై ఆధారపడి వ్యవసాయం సాగు చేసుకుంటున్న రైతులకు మునుపెన్నడూ రానంతగా నేడు కరువు కాటకాలు సంబవించాయి. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో కురవాల్సిన సాధరణ వర్షపాతం కూడా నమోదు కాలేదు. సీజన్ ప్రారంభం నుంచి వానలు కురువలేదు. ఈ కాస్తంతా వానలకే రైతులు విత్తన సాగు చేసుకున్నారు. ఈ రోజు కాక పోయినా రేపైనా చినుకులు రాలుతాయని ఎదురు చూసిన రైతులకు ఆ చినుకు జాడ దరిదాపులనే కానరాక పోయింది. దీంతో అరకొరగా సాగు చేసిన పంటలకు సరైన సమయానికి వానలు కురియక పోవడంతో నేడు ఆ పంటలన్నీ ఎండి పోయ్యాయి. ఖరీఫ్‌లో సీజన్‌లో సాగు చేసిన కొర్ర,పత్తి,ఉల్లి, ఆముదం,పొద్దుతిరుగుడు,కంది పంటలన్నీ ఎండి పోవడంతో రైతన్నకు కంటతడిని మిగిల్చింది. ఇలా ప్రతి ఏటా అన్నదాతకు అతివృష్టి,అనావృష్టి కారణాలతో నష్టాల వాతలు తప్పడం లేదు. వరుస కరువులతో రైతుల పరిస్థితులు నేడు అగమ్యగోచరంగా తయారయ్యాయి.**

కోడుమూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త :
ఇలాంటి కరువు పరిస్థితులను ఎప్పుడూ చూడలేదని ఆయా గ్రామాల రైతుల తీవ్ర నిరాసతను వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఖరీఫ్ సీజన్‌లో వానులు అనుకూలించక పోయినా కనీసం రబీ సీజన్‌లో నైనా వరుణ దేవుడు కురుణ చూపుతాడనే ఆశలు పెట్టుకున్నా .. ప్రస్తుతం రోజు రోజుకి వాతవర్ణంలో ఏర్పడుతున్న పరిస్థితులను చూస్తుంటే ఇక వానలు కురిసే పరిస్థితులు కానరావడం లేదనే విషయం సర్వత్రావ్యక్తం అవుతోంది. ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పంటలకు పెట్టిన పెట్టుబడులు రాని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఖరీఫ్ సీజన్‌లో పంటలు చేతికి రాక పోయినా కనీసం రబీలో నైనా పంటలు పండించుకుందామని ఎదురుచూసే రైతులకు

• వివరాలు 2లో

## వేతనం బూదూరులో..
# విధులు సూగూరులో..!

- ప్రజలకు అందుబాటులో ఉండని విఆర్‌ఓ
- సంతకానికి సూగూరుకు వెళ్ళాల్సిందే
- తెలిసినా పట్టించుకోని తహాశిల్దార్
- విఆర్‌ఓను మార్చాలంటున్న గ్రామ ప్రజలు



మంత్రాలయం,అక్టోబర్ 8,ప్రభాతవార్త:
వేలకు వేల రూపాయల ప్రభుత్వ వేతనం.నెల తిరిగేలోపు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా ఉద్యోగులకు మాత్రం సమాయానికి ప్రభుత్వం వేతనం అందిస్తోంది.అధికారులు సక్రమంగా విధులు నిర్వహించినా, నిర్వహించ లేకపోయినా వేతనాలు సకాలంలో అందుతున్నాయి అయితే మండలం లోని ఓ విఆర్‌ఓ మాత్రం సకాలంలో వేతనం అందుకుంటూ విధులపట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాడు. ఇప్పటివరకు ఒక్కరోజు కూడా ప్రజలకు అందుబాటులో ఉండడం లేద ంటూ గ్రామ ప్రజలు వాపోతున్నారు.వివరాల మేరకు మండల పరిధిలోని బూదూరు గ్రామ విఆర్‌ఓ తన విధులపట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నట్లు గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. విఆర్‌ఓగా విధులు బూదూరు గ్రామానికి నిర్వహించాల్సి ఉండగా ఆయన మాత్రం ప్రతినిత్యం సూగూరులో ఉంటున్నట్లు తెలిసింది.విఆర్‌ఓగా వేతన ం బూదూరులో తీసుకుంటుండగా విధులు మాత్రం సూగూరు సచివాలయంలోనిర్వహిస్తున్నాడు.బూదూరు గ్రామ ప్రజలు, రైతులు, విద్యార్థులు,వికలాంగులు విఆర్‌ఓ సంతకానికి సచివాలయానికి వెళితే విఆర్‌ఓ మాత్రం సచివాలయంలో ఉండడం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఉదయం కేవలం ఆరగంట మాత్రమే సచివాలయంలో ఉంటూ అనంతరం సూగూరు సచివాలయానికి వెళ్ళి పోతున్నాడు.బూదూరు గ్రామ ప్రజలు,రైతులు,విద్యార్థులు కుల, ఆదాయ ధృవపత్రాలు,ఆన్‌లైన్ అడంగల్,జనన,మరణ ధృవీకరణ పత్రాలు,నూతన ఈ-పాస్‌బుక్‌లు మంజూరు,ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్‌లు,రేషన్ కార్డులు మంజూరు తదితర సేవలను పొందడానికి విఆర్‌ఓ సంతకానికి సచివాలయానికి వెళితే అక్కడ మాత్రం విఆర్‌ఓ కనిపించడు. విఆర్‌ఓ సంతకానికి సుమారు ఆరు కిలోమీటర్లు దూరంలో ఉన్న సూగూరుకు వెళ్ళి సంతకాలు చేసుకొని వస్తున్నారు. విఆర్‌ఓ ప్రజలకు అందుబాటులో ఉండడం లేదంటూ పలుమార్లు మండల తహాశిల్దార్ దృష్టికి తెలిపినా చర్యలు

2లో

# ఆయారాం..గయారాం.. వైకాపా నాయకులు..!

- ఆదోనికి రెండో ముంబాయి పేరు మరలా తెప్పియ్యడమే జనసేన లక్ష్యం..
- జనసేన భాద్యులు నాయకర్ మల్లప్ప



ఆదోని,అక్టోబరు 8,ప్రభాతవార్త :
గతంలో ఆదోనికి రెండో ముంబాయిగా పేరు ఉండేది. కానీ చేతకాని ప్రభుత్వం,పాలకుల వలన ఉపాధులు లేక,పరిశ్రమలు మూతపడి,నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక ఆపేరు కాలగర్భంలో కలిసిపోయింది. ఆదోని ప్రజలందరి ఆశీర్వాదంతో 2024లో మన జనసేన ప్రభుత్వం ఏర్పడ్డాక అభివృద్ధి పథంలో నడిపించి పరిశ్రమలు స్థాపించి,ఉద్యోగాల రూపకల్పన సాధించి చేతకాని పాలకుల వలన కాలగర్భంలో కలిసిపోయిన రెండో ముంబాయి పేరును సాధించడమే లక్ష్యమని జనసేన భాద్యుడు మల్లప్ప తెలిపారు. ఆదివారం స్థానిక రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో ఆదోని అభివృద్ది సభ కార్యక్రమం జనసేన భాద్యులు మల్లప్ప అధ్యక్షతన జరిగింది. ముందుగా స్వతంత్ర సమరయోధులకు నివాళులర్పించి వారి ఆశయాల సాధనను గుర్తు చేసి సభను కొనసాగించారు. 30మంది క్రియాశీలక సభ్యత్వ వాలంటరీలకు మల్లప్ప శాలువాతో సత్కరించారు. 90ఏళ్ల కురువృద్దులు వీరభద్రయ్య స్వామి స్టేజిపై మాట్లాడుతూ 2024ఎన్నికల్లో జనసేనాని పవన్‌ను, ఆదోనిలో మల్లప్పను గెలిపించాలని తెలిపారు.

2లో



# చిన్న సార్... పెద్ద కాన్వాయ్..!

: రాజకీయమా ఉద్యోగమా..!
: రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారీన సార్ పేరు
: తమిళనాడు సూపర్‌స్టార్ రజనికాంత్ ఆశీస్సులతో రాజకీయం



ఆత్మకూరు అక్టోబర్8,ప్రభాతవార్త:
రాష్ట్రంలో అధికార పార్టీలో రాజకీయవేడి ఎక్కుతున్న నేపథ్యంలో అటవీశాఖలో చిన్న సార్... ఉద్యోగం చేస్తూ... మరో వైపు పెద్ద కాన్వాయతో రాజకీయం కొనసాగిస్తున్నట్లు సమాచారం. రాష్ట్రంలో తెరమీద ఈ అంశం సార్ పేరు రాజకీయ నాయకులో ప్రభుత్వ ఉద్యోగులో చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాలలో టికెట్ కోసం పాటు పడుతున్న నేతలో ఈ చిన్న సార్ ఒక్కరు. రాష్ట్ర వ్యాప్తంగా తనకు ఉన్న రాజకీయ నాయకుల అండదండలు, దేశంలో పలు ప్రముఖ పారిశ్రమల వ్యాపార వేత్తలతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి టికెట్ కోసం ఒత్తిడి తీసుకోని వచ్చిన్నట్లు మరో సమాచారం. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు వన్యప్రాణి అటవీ డివిజన్‌లో చిన్న సార్.. ఉద్యోగాని కొనసాగిస్తున్నారు. ప్రస్తుత రాజకీయాలలో కీలక నేతలో టికెట్ అంశం మరో చర్చకు వచ్చింది. ఈ నేపథ్యంలో చిన్న సార్‌కు ఉన్న రాజకీయ నేతల ఆశీస్సులతో ఈ సారి జరగబోయో ఎన్నికలో వైసిపి టికెట్ ఖాయం మవుతుందని జోరుగా తెరపైకి వస్తున్నాడు. తమళనాడు రాష్ట్రంలో సూపర్ స్టార్ రజనికాంత్ ఆశీస్సులు ఈ చిన్నసార్‌కు పుష్కలంగా ఉన్నాయనే విషయం అందరికి తెలసింది. ఆశ చిన్నదే ఆచారణ ఎంతో గొప్పది ప్రస్తుతం రాజకీయంలో ఈ చిన్న ఆర్ పెద్ద కాన్వాయాతో నియోజకవర్గంలో ఈ శుభకార్యాలయాలకు వెళ్లిన ఈ చిన్న సార్ పేరు వినిపిస్తుంది. రాజకీయంలో టికెట్ వస్తుందో లేదో తెలియదు కానీ ఈ చిన్న సారు పేరు మాత్రం రాజకీయా నాయకులో పారిశ్రామిక వేత్తల్లో, మేదావులో రాజకీయ విశ్లేషకులో ఓ ప్రత్యేక నియమైన చర్చకొనసాగుతుంది.

# మొబైల్ ఫోన్లు.. రికవరీ..!

**- బాధితులకు ఎస్పీ అందజేత**

నంద్యాల క్రైం, అక్టోబరు 8, ప్రభాతవార్త:
జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆదివారం రెండవసారి మొబైల్ రికవరీ మేళా కార్యక్రమం నిర్వహించారు. మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నవి రికవరీ చేసి ఇవ్వడంతో బాధితులు ఆనందం వ్యక్తం చేశారు. సాంకేతిక పరిజ్ఞానంతో 510 సెల్‌ఫోన్లను రికవరీ చేశామని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పేర్కొన్నారు. డిజిపి రాజేంద్రనాద్‌రెడ్డి అదేశాల మేరకు డిఐజి సెంథిల్‌కుమార్ పర్యవేక్షణలో మొబైల్ ఫోన్ రికవరీ చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఇటీవల కాలంలో మొబైల్ మానవుని జీవితంలో ఒకభాగమైందన్నారు. అటాచ్‌మెంట్, సెంటిమెంట్స్, పర్సనల్ సమాచారం, ఎన్నో సేవలు మొబైల్ వినియోగిస్తున్నారన్నారు. మొబైల్‌ఫోన్లతో పాటు ప్రజల అస్తిని కాపాడాల్సిన బాధ్యత పోలీసులకు ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా పలు కారణాలతో సెల్‌ఫోన్ పోగొట్టుకున్న బాధితులు ఇచ్చిన వివరాలను బట్టి 510 ఫోన్లు రికవరీ చేశామన్నారు.సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న వాటి పరిష్కారంపై నంద్యాల జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. నంద్యాల పోలీసుల సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు. ఈకార్యక్రమంలో ఎస్పీ డిఎస్పీ జెవి సంతోష్, డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కంట్రోల్ చేయలేని డ్రగ్ కంట్రోల్

**(తరువాయి)**
ప్రిస్కిప్షన్‌పై మాత్రమే ఇవ్వవలసిన మందులను ప్రిస్కిప్షన్ లేకుండా ఇవ్వడం అనేది మరో సమస్య. నిబంధనల ప్రకారం పోతే తమ వ్యాపారం జరగదని లాభాలు రావని ఉద్దేశంతో చాలా దుకాణాలు నిబంధనల పక్కనబెట్టి ప్రిస్కిప్షన్ లేకుండా... ఎవరు ఏ మందులు అడిగితే ఆ మందులు అమ్ముతున్నారు. దీంతో చాలామంది మోతాదుకు మించిన మందులు వాడుతూ అనారోగ్యం పాలవుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ సమస్య ఉంది. ఆర్ఎంపీలు హైడోస్ యాంటీబయాటిక్ డ్రగ్స్ రాస్తారు. మందులు రాసిన వ్యక్తి డాక్టర్ అవునా కాదా అనేది సరిచూసుకొని ప్రిస్కిప్షన్ మేరకు మందులు ఇవ్వాలి. కానీ ఆర్ఎంపీలే కాదు సాధారణ వ్యక్తి వెళ్లి అడిగినా మందులు ఇచ్చేస్తారు. అంతేకాదు సాధారణంగా మెడికల్ షాప్‌కు వెళ్లి తనకు ఫలానా రోగం ఉంది మందులు ఇవ్వమని అడిగితే వారి రోగానికి సంబంధించిన మందులు ఇచ్చేస్తున్నారు. సాధరణ మందులే కాకుండా యాంటీబయోటిక్స్ కూడా ఇచ్చేస్తున్నారు. దీంతో హై యాంటీబయోటిక్స్ వాడకం వలన సైడ్ ఎఫెక్ట్స్ వచ్చి చాలామంది అనారోగ్యాల పాలవుతున్నారు. మెడికల్ షాపులలో ప్రిస్కిప్షన్ లేకుండా యాంటీబయోటిక్ మందులు ఇవ్వడం ఆపితే చాలా రోగాలను కంట్రోల్ చేయవచ్చు. కానీ ఆదాయం వచ్చేది ఆయా మందులపై కావున ప్రిస్కిప్షన్ లేకుండా అమ్ముతున్నారు. ఈ విషయంలో డ్రగ్ కంట్రోల్ అథారిటీ మామూళ్లు తీసుకుంటుందన్న విమర్శలు మూట కట్టుకుంటుంది.

మెడికల్ ఏజెన్సీలు తెప్పించే మందులు మెడికల్ షాపులకు అమ్మే మందులు వివరాలు చాలా తేడా ఉంటున్నాయి. ఈ మధ్యకాలంలో జీఎస్టీ తదితర నిబంధనలను దాటి మందులు అమ్ముతున్నారు. ఆదాయమే లక్ష్యంగా మందులు అమ్ముతున్నారు. ఎన్ని దుకాణాలకు మత్తుమందుల అమ్ముతున్నారు... ఎన్ని దుకాణాలకు హై యాంటీబయాటిక్స్ అమ్ముతున్నారు అన్న వివరాలు అడిగే వారే లేరు. దీంతో ఇష్టానుసారంగా మందులు బయటకు వెళ్లిపోతున్నాయి. ఇంకో విశేషమేంటంటే జనరిక్ మందులను ఎమ్మార్పీ రేట్లకే మెడికల్ షాపులు అమ్ముతున్నాయి. ఆ విషయంపై సాధారణ ప్రజలకు అవగాహన లేకపోవడంతో మెడికల్ షాపులు భారీ ఎత్తున దోపిడీ చేస్తున్నాయి. ఇలాంటి పలు సమస్యలను పక్కనపెట్టి డ్రగ్ కంట్రోల్ అథారిటీ ముందుకు సాగుతోంది. ఇందుకు వారు చెప్పే ఏకైక కారణం సిబ్బంది కొరత. అయితే తప్పులను కప్పిపుచ్చి మామూళ్లు దండుకోవడంలో సమస్య లేదా అని ప్రజా సంఘాల నేతలు ప్రశ్నిస్తున్నారు. మెడికల్ షాప్‌ల రెన్యూవల్ సమయంలో ముక్కు పిండి వసూలు చేస్తున్నారని, మెడికల్ షాప్‌లలో క్వాలిఫైడ్ పర్సన్ లేకపోతే ఇంత మొత్తం ఇవ్వాలి అని ఒక రూల్ కూడా నడుస్తున్నట్లు విమర్శలు. ఇదిలా ఉండగా కర్నూలు మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో సురేంద్ర అనే యువకుడు చాలా కాలంగా మత్తు ఇంజక్షన్లు వాడుతూ అడిక్ట్‌గా మారాడు. శుక్రవారం మోతాదుకు మించి వాడడంతో గాయిత్రి ఎస్టేట్‌లోని కనిష్క ఇన్ లాడ్జి గదిలోనే చనిపోయాడు. ఈ విషయంపై కర్నూలు మూడో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. జిల్లాలో చాలామంది డ్రగ్ అడిక్టులు ఉన్నారు. ఇందుకు ప్రధాన కారణం మెడికల్ షాపులలో విచ్చలవిడిగా మత్తు మాత్రలు, మత్తు ఇంజక్షన్లు అమ్ముతుండటం. చాలామంది యువత మత్తు ఇంజక్షన్లను వాడుతూ జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. ఇదంతా డ్రగ్ కంట్రోల్ అథారిటీ వైఫల్యం అనడంలో సందేహం లేదు.

## నాటి తరానికి నేస్తం.. ఉత్తరం..

**(తరువాయి)** ముఖ్యంగా పావురాల ద్వారా బట్వాడా జరిగిన ఉత్తరం నేటి ఆధునిక ప్రపంచంలో చరవాణీల రాకతో నేటి తరానికి దూరమైందని చెప్పవచ్చు.. పోస్ట్ అన్న కేక వినగానే ఉరుకులు పరుగులతో వచ్చి అందుకునే ఉత్తరంలో ఎన్నో విశేషాలు, అనేకనేక కమ్మని కబుర్లు, కెరీర్‌కు బాటలు, అదే విధంగా మరణ వార్తలతో పాటు ఎమర్జెన్సీ సమాచారం, పోలీసులకు, సైన్యంలో ఉన్న సైనిక జవాన్లకు అందించే టెలిగ్రామ్ వ్యవస్థ నాటి రోజుల్లో మణిమకుటంగా నిలిచాయంటే అతిశయోక్తి కాదు..మనియార్డర్ రూపంలో వచ్చే నగదును అందుకుని అమితానందంతో పోస్ట్‌మెన్‌కు ఇచ్చే ఈనాం ఆనవాయితీ నేడు కనుమరుగయింది.. నాటి కాలంలో సమాచారం మార్పిడికి క్షేమ సమాచారం కోసం ఉత్తరమే ప్రధాన ఆధారం.. అయితే కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఇది వెనుకబడి పోతుంది.. కానీ ఐక్యరాజ్య సమితి ప్రత్యేక అక్టోబరు 9న ప్రపంచ తపాల దినోత్సవం నిర్వహిస్తోంది"..

**తపాల శాఖ ఆవిర్భవం:** 1874 అక్టోబరు 9వ తేదిన అంతర్జాతీయ పోస్టల్ యూనియన్ ఏర్పడగా అదే రోజు అంతర్జాతీయ పోస్టల్ డేగా ఐక్యరాజ్యసమితి సైతం తీర్మానం చేయడం జరిగింది..

మొదట 18వ శతాబ్దంలో ఈ తపాల వ్యవస్థను ప్రారంభించారు. 1776లో బ్రిటిష్ అధికారి లార్డ్ క్లయివ్ తపాల వ్యవస్థను ఏర్పాటు చేసారు.. 1774లో హిస్టింగ్స్ కలకత్తాలో కార్యాలయంను ప్రారంభించగా, ఆ తరువాత 1786లో మద్రాసులో జనరల్ పోస్ట్ ఆఫీసును, 1793లో బొంబాయి జనరల్ పోస్ట్ కార్యాలయంను ఏర్పాటు చేసారు..స్వాతంత్ర్యం వచ్చే నాటికి దేశంలో సుమారు 23344 తపాలా కార్యాలయాలుండగా అందులో గ్రామీణ ప్రాంతాల్లో 19184, పట్టణ ప్రాంతాల్లో 4160 తపాలా కార్యాలయాలు ఉండేవి.. దీంతో ప్రపంచలోనే అతి పెద్ద తపాలా వ్యవస్థ ఉన్న దేశంగా భారతదేశం రికార్డు సాధించడం జరిగింది..కాగా నేడు దేశంలో సుమారు 1.55 లక్షలకు పైగా తపాలా కార్యాలయాలను కలిగి ప్రతి 21.16 చదరపు కిలోమీటర్లకు ఒక పోస్టాఫీసు ఉండి ప్రతి 6653 మందికి ఒక కార్యాలయం(బివో) చొప్పున ప్రజాసేవలో ముందుకు దూసుకుపోతున్నాయి తపాలా కార్యాలయాలు..

**మారిన తపాల సేవలు:** నేడు కంప్యూటర్లు, చరవాణీలు, అంతర్జాలం కారణంగా క్రమేపీ తపాల సేవలను మారుతున్నాయి.. కాలానుగుణంగా వచ్చిన మార్పులకనుగుణంగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని వినూత్న రీతిలో రెగ్యులర్ సేవలైన చిన్నమొత్తాల పొదుపులైన ఎస్బీ, ఆర్డీ, ఎస్ఎస్‌సీ, కెవిపి, జీవితబీమా లాంటి పారదర్శక ప్రజాసేవలతో పాటు పాస్‌పోర్టు, ఎమర్జెన్సీ మనీట్రాన్‌ఫర్, ఆధార్‌సేవలు, స్పీడ్‌పోస్ట్, బ్యాంకింగ్ సేవలతో పోస్టల్ పేమెంట్ బ్యాంకు, ఉపాధిహామి, వృద్దాప్య పింఛన్లు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా సంక్షేమ పథకాల నగదు చెల్లింపులు తదితర పారదర్శక సేవలతో ముందుకు వెళుతోంది..

**ఉత్తరం ఆత్మవలోకం:** 'నేను ఎప్పుడు వస్తాను అంటూ గడప దగ్గర కాపలా కాసేవారు.. ట్రింగ్..ట్రింగ్ మని బెల్లు కొడుతూ పోస్ట్..పోస్ట్ అంటూ పోస్టుమెన్ అరుస్తూ వస్తుంటే నా కోసం చెంగుచెంగున పరిగెత్తుకుంటూ వచ్చేవారు. నన్ను చూడగానే ఏదో ఆత్మీయ భావన కలుగుతుండేది.. నేను తెచ్చే కబుర్ల కోసం కళ్ల కాయలు కాసేలా చూసేవారు..పేర్ల తరువాత ప్రేమతో ప్రియమైన డియర్ అనే పదం చూడక రకలుగా రాస్తూ తమలోని భావాలను నా ద్వారా పంచుకునేవారు.. ఎవరి నుండైనా అందుకున్న ఉత్తరం చదివితే ఆ అనుభూతి వేరు.. ఉత్తరం తీసి కబుర్ల గానీ, ఉద్యోగ సమాచారం కానీ, మరణ వార్త కానీ ఇలాంటి భావోద్వేదాలైన విషయాలను బట్వాడా చేసేదాన్ని.. సామాజిక మాధ్యమాలు, ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్లు రాకాతో నన్ను పూర్తిగా మర్చిపోయారు.. అయితే ఇప్పటికి కొంతమంది నన్ను జ్ఞాపకాలుగా దుచుకునే వారు ఉన్నారు.. పాత తరం వారైతే నన్ను చదవగానే ఓ తీగకు గుచ్చి, గుర్తొచ్చినప్పుడల్లా చదువుతూ ఉండేవారు.. ప్రస్తుతం ఈమెయిల్స్, మెసెంబర్సు, ఛాట్‌యాప్‌లతో నన్ను పూర్తిగా మర్చిపోతున్నారు.. నాకు మరోసారి పూర్వవైభవం తీసుకొస్తారని ఆశీస్తున్నాను..అంటూ ముగింపు పలికింది మన తోకలేనిపిట్ట..

## అంతటా..కరువే..!

**(తరువాయి)** వానలు కురిసే పరిస్థితులు కానరావడం లేదు. రబీలో అధిక శాతం సాగు చేసుకునే వేరు శనగ పంటల సాగుకు ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలను అందించినా వారికి సరైన వానలు కురియక పోవడంతో సాగుకు చేసుకునేందుకు జంకుతున్నారు. ఈ విత్తనాలతో చినుకు రాలిన వెంటనే విత్తన సాగు చేసుకోవాలని ఎదురు చూస్తున్న అన్నదాతకు ఈ రోజు వరకు కూడా చినుకు జాడే లేదు. మరి కొంత రైతులు వేరు శనగ పంటకు సమయం దాటుతుందని, ప్రస్తుతం నిప్పులు కురుస్తున్న ఎండల్లోనే విత్తన సాగు చేసుకుంటున్నారు. ఇలా రైతులు వానల కోసం ఒక పక్క ఎదురు చూస్తూ మరో పక్క రబీ సీజన్‌పై పెట్టుకున్న ఆశలు ఎలామారుతాయోనన్న దిగులుతో రైతన్నకు సేద్యం దిన దిన గండంగా మారింది.

అన్నదాతకు నిరాశపర్చిన ఖరీఫ్.. రబీ సీజన్లు : కురవని వానలతో అన్నదాతకు ఖరీఫ్,రబీ సీజన్లు తీవ్ర నిరాశ పర్చాయి. ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పంటల నుంచి రైతులకు ఏ మాత్రం దిగుబడులు రాలేదు. కళ్ల ఎదుటే ఎండి పోతున్న పంటలను చూసి రైతులు గుండెలను బాదుకోవడం తప్పా.. మరో దారి కానరావడం లేదు. ఎండుతున్న పంటలను చూసి నిట్టూర్పువాల్చే రైతులు వరుణ దేవుడుకి ఆయా గ్రామాలలో ప్రతి రోజు పూజలు,జలాభిషేకాలు చేస్తున్నా ఆ దేవుడు కురుణ మాత్రం రైతులపై చూపలేకపోతున్నారు. దీంతో ఈ సీజన్ దక్కలేదు.. మళ్లీ ఇప్పుడు వచ్చే రబీపైన ఆశలు పెట్టుకుందామంటే కూడా వానలు కురియడం లేదు. అంతే గాక గత సీజన్‌లో పెట్టిన పెట్టుబడులకే దిక్కులేదు మళ్లీ రబీపై పెట్టే పెడుబడులకు రైతులు అర్రులూ చాస్తున్నారు. ఇలా రైతులకు ఈ ఏడాది పంట నష్టాల వాత తప్పడం లేదు. ఏటా సంబవించే కరువు పరిస్థితులకు వ్యవసాయం భారం అవుతోంది.

**వలసలకు పయనం అవుతున్న వ్యవసాయ కూలీలు :** ఈ ఏడాది ప్రారంభం నుంచి వానలు అడుగంటాయి. దీంతో అరకొరగా సాగు చేసిన పంటలు రైతులకు చేతికి రాలేదు. వ్యవసాయ సీజన్ సమయం ఇంకా ముగియకు ముందే అంతటా కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. గ్రామాల్లో అప్పుడే వ్యవసాయ పనులు ముగియడంతో పల్లె వాసలు అంతా వలసలకు పయనం అవుతున్నారు. పిల్ల పాపల సైతం వ్యవసాయ కూలీలు అంతా దూర ప్రాంతాలకు తరిలి పోతున్నారు. ఎప్పుడూ లేనంతగా ఏర్పడ్డ కరువు కాటకాలకు ఒక పక్క రైతులు, మరో పక్క వ్యవసాయ కూలీల జీవన విధానాలు బక్క చిక్కిపోతున్నాయి.

**హంద్రీ నదిలో అడుగంటిన నీటి వనరులు :** రోజు రోజుకి మండుతున్న ఎండలకు కోడుమూరు హంద్రీ నదీ తీరప్రాంతాలలో నీటి వనరులు పూర్తిగా ఇంకి పోయ్యాయి. ప్రతి ఏటా మార్చి,ఏప్రిల్ మాసాల్లో వచ్చే ఎండలు నేడు కనిపిస్తున్నాయి. దీంతో ఈ ఏడాది రైతులకు పంటలు చేతికి రాక పోయినా , ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు ఏర్పనున్నాయి. హంద్రీ నదిలో కనుచూపు మేరల్లో కూడా నీటి జాడలు లేక పోవడంతో హంద్రీ నదీ తీర ప్రాంతాలలో ఉన్న మంచి నీటి పథకాలు మోరాయిస్తున్నాయి.

భారం అవుతోన్న గొడ్డు.. గోద... ! : రైతులకు వ్యవసాయంతో పాటు పశుపోషణ చేసుకునే రైతులకు నేడు ఏర్పడిన కరువుకు గొడ్డు .. గోదలు భారంగా మారాయి. దీంతో ఇప్పటికే ఆయా గ్రామాల రైతులకు పశుగ్రాసం సమస్యలు తలెత్తడంతో వారంతా పశువులను వారపు సంతాలకు వెళ్లి విక్రయించుకుంటుండగా మరి కొంత మంది పశువులను కళేభరాలకు తరలిస్తున్నారు.

**కోడుమూరును కరువు ప్రాంతంగా ప్రకటించాలని రైతుల వినతి :** కనివినీ ఎరుగని రీతిలో ఎప్పుడూ చూడని కరువ కాటకాలకు పెద్ద ఎత్తున నష్ట పోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని రైతులు పాలక ప్రభుత్వాలను కోరుతున్నారు. అలాగే తక్షణమే ప్రభుత్వం యుద్దప్రాతిపదికనగా వ్యవసాయ కూలీలు వలసలు పోకుండా ఉపాధి పనులను చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**కౌతాళం,అక్టోబర్ 8,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కౌతాళంలో ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజలనుండి విశేష స్పందన లభించింది.ఎంఆర్‌పిఎస్ మండల కమిటీ అధ్యక్షతన స్థానిక కమ్యూనిటీ హాల్‌లో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరంలో పక్షవాతం,కిడ్నీలో రాళ్ళు,డయాలసిస్,చెవి,ముక్కు,గొంతుకు సంబంధించిన పేషెంట్లను డాక్టర్ ఎన్‌జి ఈరన్న వైద్య పరీక్షలు చేశారు.రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.వ్యాధుల శాతం ఎక్కువ ఉన్న రోగులను కర్నూలు అమీలియో హాస్పిటల్‌కు రెఫర్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు రాజాబాబు,ఉపాధ్యక్షులు సురేంద్ర,కార్యదర్శి అనంద్,సునిల్, రామాంజినేయులు, గాబ్రియేలు ,చంద్రశేఖర్,సురేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాయిరాం డిగ్రీ కళాశాల జాబ్‌మేళాకు విశేష స్పందన



**నందికొట్కూరు,అక్టోబర్ 8,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీసాయిరాం డిగ్రీ కళాశాలలో ప్రముఖ హిటెరో సంస్థ నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింధి. 2019-2023 వరకు డిగ్రీ పాస్ అయిన వివిధ కళాశాలల విద్యార్థులు 82 మంది పాల్గొనగా 28 మంది ఉద్యోగ అర్హత సాధించినట్లుగా సంస్థ హెచ్.ఆర్.జి. సియోన్ తెలిపారు. ఈ సందర్బంగా కళాశాల ఛైర్మన్ పల్లా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతు విద్యార్థులు చక్కగా చదివితే ఇలాంటి సంస్థలు నిర్వహించే జాబ్ మేళాలలో ఉపాధి అవకాశాలు వస్తాయని ప్రతి విద్యార్థి తమ భవిషత్తును దృష్టిలో పెట్టుకొని ఇష్టపడి చదవాలని ఆయన తెలిపారు. ఎంపిక అయిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు ఆర్థిక సహాయం



**హాలహర్వి,అక్టోబరు 8,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బాపురం గ్రామంలో మంజు,శారదమ్మలు గత 15రోజుల క్రితం అనారోగ్యంతో చనిపోయారు. తమకున్న పిల్లలు పూజా,గణేష్ అనాథలుగా మిగిలారు. దీంతో బాపురం గ్రామానికి చెందిన అంబేద్కర్ సంఘం నాయకులు పార్థన్న,జాన్,బసవ,బసవరాజులు అనాథ పిల్లలైన పూజా,గణేష్‌లకు రూ.5వేలు ఆర్థిక సహాయం అందచేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు కోల్పోయి అనాథలుగా మిగిలిన పిల్లలకు అంబేద్కర్ సంఘం నుంచి పిల్లల చదువులు చదివించేందుకు కృషి చేస్తామన్నారు. భవిష్యత్తులో పిల్లలకు అంబేద్కర్ సంఘం నుండి అన్నివిధాల సహాయ,సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండయ్య స్వామి,అంబేద్కర్ సంఘం నాయకులు మారేష్ తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతు మృతి



**వెలుగోడు,అక్టోబర్ 8,ప్రభాతవార్త:** గత నెల 19 తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శ్రీను కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతు మృతి చెందినట్లుగా కటుంబసభ్యులు తెలిపారు. పట్టణంలోని మహేష్‌తో కలిసి ద్విచక్రవాహనంపై వెళుతుండగా కారు ద్విచక్రవాహనం ఢీ కొనడంతో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించగా అక్కడ కోలుకోలేక మృతి చెందాడు.

## మాలమల్లేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

**హొళగుంద,అక్టోబరు 8,ప్రభాతవార్త**

రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్దిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారికి విశేష పూజలు చేశారు. ఆలయ అర్చకులు జయమల్లప్ప స్వామి,మల్లికార్జున స్వామిలు మాలమల్లేశ్వర స్వామికి అభిషేకం,బిల్వార్చన,బండారు అర్చన,అమ్మవారికి కుంకుమార్చన,మహా మంగళారతినిచ్చి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు ప్రతి మెట్టుకు బండారు,కుంకుమ అంటిస్తూ గిరిపైకి మోకాళ్లపై నడిచి ఎక్కారు. విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన వసతి కల్పించారు. మహిళలు,భక్తులతో దేవరగట్టు కిటకిటలాడింది. ఈ పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొనడంతో దేవరగట్టు ప్రాంతం కిటకిటలాడింది.

## ఆయారాం..గయారాం.. వైకాపా నాయకులు..!

**(తరువాయి)** తెదేపా,ఐటిడిపి నాయకులు చిలక రవి(రవి రాయలసీమ) మల్లప్పను పూలమాల,శాలువాతో సత్కరించి జనసేన పార్టీకి రూ.5వేల చెక్కును అందచేశారు. ఈ సభనుద్దేశించి జనసేన ఇంచార్జ్ మల్లప్ప మాట్లాడుతూ జనసేన క్రియాశీలక సభ్యత్వం ప్రమాదవశాత్తు భీమాను రూ.500లుతో ఆదోనిలో 2305మంది తమ సొంత డబ్బులతో తీసుకోవడం జరిగింది. కిట్ల పంపిణీ కార్యక్రమంను జీరో పాలిటిక్స్ చేస్తూ దిగ్విజయం చేసిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలుపుతూ సభను మొదలుపెట్టారు. పవన్‌కళ్యాణ్ గుండెల్లో నింపిన స్ఫూర్తితో ఓటమిని దిగమింగి రానున్న రోజుల్లో భవిష్యత్తుకు ఎన్నో సవాళ్ల ఎదుర్కొని పోరాట పటిమతో జనసేన ఆశయాలు,ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామన్నారు. వైకాపా శ్రేణులు మీ నాయకుడు గతంలో ఏ పార్టీలో ఉన్నాడని తరచూ అంటుంటారని మల్లప్ప ఏ పార్టీలో ఉన్నాడో అన్నది ముఖ్యం కాదు ఆదోని ప్రజల అభివృద్ధి కోసమే ఉన్నాడని ప్రజలు గమనిస్తున్నారన్నారు. జగన్ ప్రభుత్వానికి,ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిలకు సవాల్ విసురుతున్నాను అభివృద్ధిపై రిటైలుగా మాట్లాడుదామా లేక హోల్‌సేల్‌గా మాట్లాడుదామా..అని ప్రశ్నించారు. మైనార్టీ ప్రజలు గమనించాలి మైనార్టీ కాలనీలు ఏమైనా అభివృద్ధి జరిగాయా.. ఈద్గకు జగన్ వరం కురిపిస్తే నేటికీ ఎక్కడ అని ఎమ్మెల్యేనుద్దేశించి ఆయారాం..గయారాం..అంతేనా అంటూ ప్రశ్నలు వేశారు. నవరత్నాల పేరుతో 9వేళ్లతో ప్రజల సొమ్మును తిని ఒక వేలుతో బటన్లు నొక్కే జగన్ ప్రభుత్వం మూడు నెలలకోసారి బటన్లు నొక్కడం తప్ప నాలుగున్నరేళ్లగా ఆంధ్రాకు చేసిందేమీటో వైకాపా నాయకులు ఆత్మపరిశీలన చేసుకోవాలని తెలిపారు. కులాల వారిగా పదవులు ఇచ్చారు కానీ వారికి నిధులు ఇస్తున్నారా..ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనార్టీ కులాల వారిగా కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు మరి ఎన్నికైన కార్పొరేషన్ చైర్మన్లు,సభ్యులు జీతాలు తీసుకుంటున్నారు కానీ ఒక్కరికైనా చేయూత అందచేశారా..అని ప్రశ్నించారు. ఉచితంగా కరెంటుతో రెండు ఫ్యాన్లు,మూడు ట్యూబ్‌లు,మొబైల్ చార్జ్ పెట్టుకోవచ్చు అని ఉపన్యాసాలు ఇచ్చిన జగన్ ఇప్పుడేమో విద్యుత్ బిల్లులు పెంచి ఎన్నడూ లేనివిధంగా విద్యుత్ కోతలతో రాష్ట్రాన్ని అంధకారంలో తోశారన్నారు. వైకాపా ప్రభుత్వం నాలుగున్నరేళ్ల పాలనపై మనం చెప్పుకుంటూవెళితే దోపిడీలు,దౌర్జన్యాలు, దందాలు,సెటిల్‌మెంట్లు,కబ్జాలు, దోచుకోవడాలు,దాచుకోవడాలు,అక్రమ దందా,స్యాండ్,ల్యాండ్,వైన్,మైన్ తప్పితే గెలిపించిన ప్రజలపై చిత్తశుద్ది లేక కేవలం బటన్లపైనే అభివృద్ధి చేశామని చెప్పుకుని తిరిగే ప్రభుత్వం దేశంలో ఎక్కడైనా ఉందంటే అది మన దరిద్రం ఆంధ్రా ప్రభుత్వమనే చెప్పాలని వైకాపా పాలనపై ఘాటుగా వ్యాఖ్యానించారు. రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా అధిష్టానం ఆదోనిలో ఎవరికి పగ్గాలు ఇచ్చినా విజయం కూటమిదే అంటూ ధీమా వ్యక్తం చేశారు. జనసేన సభ్యత్వం తీసుకున్న జనసైనికుడు కొన్ని నెలల క్రితం ప్రమాదవశాత్తు గాయపడితే ఆసుపత్రిలో రూ.30వేలు ఖర్చు కాగా జనసేన సభ్యత్వం ఉన్నందున వారికి జనసేనాని రూ.30వేల చెక్కును పంపారు. ఆ చెక్కును గాయపడిన జనసైనికుడికి అందచేశారు. అనంతరం రూ.500లుతో జనసేన సభ్యత్వం తీసుకున్న వారికి కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు రేణువర్మ,మలిశెట్టి,తాహెర్‌వలి,చిరుతరాజ్, తిరుమల్‌రెడ్డి,ఐటివింగ్ మహేష్ యాదవ్,కె రాము,నెల్లిబండ, రాజశేఖర్,జనసేన వీర మహిళ రాజేశ్వరి,నాయకులు,వీరమహిళలు,జనసైనికులు పాల్గొన్నారు.

**వైసిపిని వీడి జనసేన తీర్థం పుచ్చుకున్న రమేష్ యాదవ్ :** అదేవిధంగా గత కొన్నిరోజుల క్రితం నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో వైసిపి నాయకులు రమేష్ యాదవ్ జనసేన తీర్థం పుచ్చుకున్నారు. అయితే ఆదివారం పట్టణంలో జరిగిన ఆదోని అభివృద్ది కార్యక్రమంలో మల్లప్ప ఆధ్వర్యంలో రమేష్ యాదవ్ జనసేన పార్టీలో చేరారు. రమేష్ యాదవ్‌కు మల్లప్ప పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## జాతీయస్థాయి ఖో-ఖో క్రీడాకారులుగా రాణించాలి

**- జిల్లా ఖో-ఖోఅసోసియేషన్ చైర్మెన్ పుల్యాల నాగిరెడ్డి**



**పగిడ్యాల, అక్టోబరు 8, ప్రభాతవార్త :** జాతీయ ఖో-ఖో క్రీడాకారులుగా రాణించాలనీ ఉమ్మడి కర్నూలు జిల్లా అసోసియషన్ చైర్మెన్ పుల్యాల నాగిరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో అదివారం జిల్లా స్థాయి జూనియర్ ఖో-ఖో క్రీడాకారుల ఎంపిక కార్యక్రమంలో జిల్లా ఖో-ఖో అసోసియేషన్ చైర్మెన్ పుల్యాల నాగిరెడ్డి అధ్వర్యంలో చేపట్టారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో క్రీడాకారులను ఉద్ధేశించి పుల్యాల నాగిరెడ్డి మాట్లాడుతూ బాలబాలికలకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్ధేశ్యంతో జిల్లా స్థాయి ఖో-ఖో క్రీడాకారుల ఎంపిక కార్యక్రమం ఏర్పాటు చేపట్టామన్నారు. క్రీడాకారులకు చదువు, ఉద్యోగాలలో రిజర్వేషన్ సదుపాయం వుంటుందనీ మంచి క్రీడాకారులుగా రాణించాలనీ పుల్యాల నాగిరెడ్డి అన్నారు. జిల్లా ఖో-ఖో అసోసియేషన్ అధ్యక్షప్రధాన కార్యదర్శులు శంకర్, ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లా ఖో-ఖో అసోసియేషన్ చైర్మెన్‌గా నంద్యాల ఎంపీ ఎస్‌పివై రెడ్డి పనిచేశారనీ అయన మృతి చెందిన అనంతర ఆపోస్టు ఖాలీగా వుందన్నారు. చైర్మెన్ పోస్టుకు ఎరు సమర్థుడనీ అలోచించినప్పుడు క్రీడాకారుడు క్రీడలను ప్రోత్సహించేవారుమాజీ జెడ్పీటీసి పుల్యాల నాగిరెడ్డి గుర్తుకురావడంతో అందరి అమోదంతో ఆయనను చైర్మెన్‌గా ఎంపిక చేశామన్నారు. ఈ నేపథ్యంలో ప్రథమంగా జిల్లా స్థాయి ఖో-ఖో అసోసియేషన్ చైర్మెన్ అధ్వర్యంలో జూనియర్ ఖో-ఖో క్రీడాకారుల ఎంపిక కార్యక్రం శ్రీకారం చుట్టడం మంచి పరిణామమన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 20నుండి 22వతేదీలలో రాష్ట్రస్థాయిలో చిత్తూరు జిల్లా యాదమర్రిలో జరిగే ఖో-ఖో పోటీలలో పాల్గొంటారన్నారు. రాష్ట్రస్థాయి జూనియర్ ఖో-ఖో పోటీలు 2024 సంవత్సరం ఫిబ్రవరి నెలలో జిల్లా ఖో-ఖో అసోసియేషన్ చైర్మెన్‌పుల్యాల నాగిరెడ్డి అధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందనీ క్రీడాకారుల హర్షద్వానాల మధ్య ప్రకటించారు. జెడ్పీటీసి పులా ్యల దివ్య మాట్లాడుతూ ఖో-ఖో క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి పాఠశాలకు జిల్లాకు రాష్ట్రానికి మంచి పేరుతీసుకుని రావాలనీ జెడ్పీటీసి పుల్యాల దివ్య అన్నారు. ఉమ్మడి జిల్లా కర్నూలు జిల్లా నలుమూలల నుండి ఖో-ఖో క్రీడాకారులు పాల్గొన్నారు. ఖో-ఖో క్రీడాకారుల ఎంపిక కార్యక్రమాన్ని జెడ్పీటీసి పుల్యాలదివ్య, చైర్మెన్ పుల్యాల నాగిరెడ్డి, అధ్యక్షులు శంకర్, ప్రధానకార్యదర్శి ప్రభాకర్, నంద్యాల జిల్లా శాప్ చైర్మెన్ స్వామిదాసుగారి రవికుమార్, జిల్లా ఖో-ఖో కోచ్ భూపతి, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి, కార్యదర్శి వెంకటేశ్వర్లు, పీడి కృష్ణ, సర్పంచ్ పెరుమాల శేషన్న,వేంపెంట హెచ్‌ఎం కృష్ణమూర్తి, పీఈటీలు శ్రీధర్‌కుమార్, రాగన్న, క్రీడాశ్రీ తోకల పీతాంబరెడ్డి, జాతీయ కబడీ క్రీడాకారుడు బొగ్గుల మోక్షేశ్వరెడ్డి, జాతీయ ఖో-ఖో క్రీడాకారుడు రవినాయక్, ఖో-ఖో క్రీడాకారుడు గుంపుల వెంకటేశ్వర్లు జిల్లా నలుమూల నుండి వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు,200 మంది ఖో-ఖో క్రీడాకారులు పాల్గొన్నారు.

## సిపిఎం ఉద్యమ నేత వెంకట్రామిరెడ్డి మృతికి నివాళి

**దేవనకొండ,అక్టోబరు 8,ప్రభాతవార్త :** తెర్నేకల్ గ్రామానికి చెందిన రిటైర్డ్ లెక్చరర్,మాజీ విద్యార్థి ఉద్యమ నాయకుడు సిపిఎం శ్రేయోభిలాషి కామ్రేడ్ వెంకట్రామిరెడ్డి మృతికి దేవనకొండ మండల సిపిఎం కమిటీ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది. ఈ సందర్భంగా ఆదివారం సిపిఎం నాయకులు వీరశేఖర్,మండల నాయకులు రాఘవరెడ్డి, శ్రీరాములు,బజారి, పరమేష్,ఆయన అభిమానులు చెన్నప్ప,జగన్నాథంలు మాట్లాడుతూ వెంకట్రామిరెడ్డి జీవితం నేటి తరానికి ఆదర్శమన్నారు. ఆయన లెక్చరర్‌గా పనిచేస్తూనే 1970 డిసెంబరులో తిరువనంతపురంలో జరిగిన ఎస్ఎఫ్ఐ వ్యవస్థాపక సమావేశంలో కర్నూలు జిల్లా నుండి విద్యార్థి ప్రతినిధుల బృందానికి నాయకత్వం వహించారని ఆయన మృతి బాధాకరమన్నారు. ఆయన లేని లోటు తీర్చలేనిదన్నారు. వెంకటరామిరెడ్డి చూపిన బాటలో వారి ఆశయ సాధన కోసం మండల పార్టీ సభ్యులు,కార్యకర్తలు,అభిమానులు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ సందర్బంగా సిపిఎం పార్టీ నాయకులు మహబూబ్ భాషా,అశోక్,యూసుఫ్,నూరి,గాజుల శ్రీనివాసులు,కెపి రాముడు, దొడ్డప్ప,లక్ష్మీరెడ్డి,బడేసాబ్,కుంకనూరు శ్రీనివాసులు,పాండు,రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యను పరిష్కరించిన తహశీల్దార్ హుసేన్‌సాబ్



**హొళగుంద,అక్టోబరు 8,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ముద్దటమాగి గ్రామానికి చెందిన సర్వేనంబర్ 76బి,77,78లలో గొల్ల గాదిలింగప్ప,వెంకటేష్,లక్ష్మమ్మ,బసప్ప అనే రైతులకు 6ఎకరాల భూమి ఉంది. అయితే సాంకేతిక కారణాల వల్ల ఆ భూములు వేరే సర్వేనంబర్‌లో ఉన్న మరోరైతు జోగిని గాదిలింగప్ప పేరిట ఆన్‌లైన్,అడంగల్ నమోదయ్యాయి. దీంతో రైతులు గాదిలింగప్ప, వెంకటేష్ ,లక్ష్మమ్మ,బసప్పలు నాలుగేళ్లుగా తమ భూములను ఆన్‌లైన్‌లో ఎక్కించుకునేందుకు తహశీల్దార్ కార్యాలయం,అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయిందని భాదిత రైతులు వాపోయారు. తమ సమస్యను ఇటీవలే స్పందనలో అర్జీ పెట్టుకోవడం ద్వారా తహశీల్దార్ హుసేన్‌సాబ్,ఆర్ఐ దినోజ్‌కుమార్,విఆర్‌ఓ సూరాంజనేయులు నాలుగుళ్లుగా ఉన్న సమస్యను పరిష్కరించి భాదిత రైతుల పొలాన్ని ఆన్‌లైన్‌లో ఎక్కించారు. ఈ సందర్బంగా రైతులు,కుటుంబ సభ్యులు రెవెన్యూ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ సమస్య తీరడంతో సంతోషంగా తిరిగి తమ గ్రామానికి పయనమయ్యారు. అలాగే అదే గ్రామానికి చెందిన గొల్ల హనుమంతు 95ఎ సర్వేనంబర్‌లో 0.75ఎకరాలు కూడా అదే సమస్యగా ఉందని దానిని కూడా త్వరలో పరిష్కరిస్తామని రెవెన్యూ అధికారులు హామీ ఇచ్చారు. ఎట్టకేలకు ఏళ్లతరబడి ఉన్న సమస్యను పరిష్కరించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## వేతనం బూదూరులో..విధులు సూగూరులో..!

**(తరువాయి)** తీసుకోవడం లేదనిగ్రామ ప్రజలు పేర్కొన్నారు.విఆర్‌ఓలు ఇచ్చే లంచాలకు అలవాటుపడి విఆర్‌ఓలపై చర్యలు తీసుకోవడంలో తహశిల్దార్ నిర్లక్ష్యం వహిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నందవరం మండలం నుండి బదిలీపై వచ్చిన విఆర్‌ఓ గతంలో మండలంలోని వేరే గ్రామానికి విఆర్‌ఓగా విధులు నిర్వహించాలని అధికారులు ఆదేశించారు.అయితే విఆర్‌ఓ మాత్రం ఆ గ్రామానికి వెళ్ళకుండా తహశిల్దార్‌ను పట్టుబట్టి బూదూరు గ్రామానికి విఆర్‌ఓగా బదిలీ చేయించుకున్నాడు.అయితే బూదూరులో కూడా సక్రమంగా విధులు నిర్వహించకుండా ప్రతినిత్యం సూగూరులో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని,మా గ్రామానికి ప్రస్తుత విఆర్‌ఓను తొలగించి వేరే విఆర్‌ఓను నియమించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ముచ్చుమర్రిలో పల్లెనిదుర - ఎస్ఐ నాగార్జున



**పగిడ్యాల, అక్టోబరు 8,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం ముచ్చుమర్రిలో ఎస్ఐ నాగార్జున అధ్వర్యంలో శనివారం రాత్రి పల్లె నిదుర కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రశాంతమైన గ్రామాలలో అశాంతిని సృష్టిస్తే చర్యలు తప్పవన్నారు. అల్లర్లను సృష్టించేవారిపైన జిల్లా అధికారుల ఆదేశాలమేరకు ప్రత్యేకనిఘావుంచామన్నారు. చీకట్లోఏమిచేసినా ఎవ్వరుచూడరనీ బావిస్తే పప్పులో కాలువేసినట్లేఅన్నారు. ఏచిన్న సంఘటన జరిగినాక్షణాల్లో తెలిసిపోతుందన్నారు. అల్లర్లను ప్రోత్సహించేవారిపైన ముందుగా చర్యలుతీసుకుంటామనీ ఎంతటివారినైనా ఉపేక్షించేప్రశక్తిలేదనీ ముచ్చుమర్రి ఎస్ఐ నాగార్జున హెచ్చరించారు. ఈకార్యక్రమలో పోలీసుల సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేశ ప్రజలపై అధిక భారం మోపుతున్న బిజెపి

**దేవనకొండ,అక్టోబరు 8,ప్రభాతవార్త**

బిజెపి ప్రభుత్వం నిత్యావసర ధరలు పెంచి దేశ ప్రజలపై అధిక భారం మోపుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మహేంద్రనాయుడు అనా ్నరు. ఆదివారం ఆయన మాట్లాడుతూ దేశంలో నిత్యావసర ధరలు,డిజిల్,పెట్రోల్, గ్యాస్ ధరలు ఆకాశాన్నంటుతున్నాయన్నారు. అందులో భాగంగా పెట్రోల్, డీజిల్,నిత్యావసర ధరలు తగ్గించాలని నేడు(సోమవారం) ఉదయం 10గంటలకు బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలపై మోపుతున్న పన్నుపై దేవనకొండ బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. కావున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ నిరసన కార్యక్రమం జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## వైసిపి మండల కన్వీనర్‌కు ఘన సన్మానం



**మంత్రాలయం,అక్టోబర్ 8,ప్రభాతవార్త :** వైసిపి మండల కన్వీనర్‌గా గుర్రెడ్డి భీంరెడ్డి మరోమారు నియామకం కావడంతో చెట్నహళ్ళి గ్రామ సర్పంచ్ ఆధ్వర ్యంలో భీంరెడ్డిని ఆదివారం ఘనంగా సన్మానించారు.సర్పంచ్ బెస్త ఆంజననేయులు, నాయకులు నాగేంద్ర,దానియేలు ఆధ్యక్షతన భీంరెడ్డికి దుశ్శాలువా,పూలమాల వేసి సత్కరించారు.వైసిపి పార్టీకి వారు చేసిన అమూల్యమైన సేవలను గుర్తించి వైసిపి అధిష్టానం భీంరెడ్డిని మరోమారు మండల కన్వీనర్‌గా నియమించింది.ఈ సందర్బంగా భీంరెడ్డి మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మంత్రాలయం ఎంఎల్ఏగా బాలనాగిరెడ్డిని మరోమారు గెలిపి ంచుకుంటామని తెలిపారు.వీరివెంట నాయకులు పరశప్ప తదితరులు ఉన్నారు.

## భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండ సౌకర్యాలు కల్పిస్తాం



**హొళగుంద,అక్టోబరు 8,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో హజరత్ షేక్షావలి సాహెబ్,హజరత్ షాషావలి తాతల ఉరుసు సందర్బంగా దర్గాకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ అన్ని సౌకర్యాలు కల్పిస్తామని సర్పంచ్ కురువ చాముండేశ్వరి,యువనేత ఎస్‌కె గిరిలు తెలిపారు. ఆదివారం ఉరుసు సందర్బంగా దర్గా దగ్గర రోడ్డుకు గ్రావెల్ వేసి గ్రామంలోని డ్రైనేజీ కాలువల్లో పూడిక తీసి పారిశుద్య పనులు చేపట్టారు. ఈ సందర్బంగా యువనేత ఎస్‌కె గిరి మాట్లాడుతూ ఉరుసు సందర్బంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గ్రామ అభివృద్దే తమ లక్ష్యమన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**దేవనకొండ,అక్టోబరు 8,ప్రభాతవార్త**

అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కర్నూలు నగరంలో ఆంధ్రప్రదేశ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవనకొండ మండలంలోని ప్రైవేటు పాఠశాల యాజమాన్యాల ఉపాధ్యాయులకు ఘనంగా సన్మాణం జరిగింది. ఈ సన్మాణంలో ఎఫ్‌ఆర్ హైస్కూల్‌కు చెందిన షబానా బేగం,కె వీరప్రకాష్, సరస్వతి,విద్యానికేతన్ యూపి పాఠశాలకు చెందిన ఎస్ నజీర్ అహ్మద్,జ్ఞాన సుధ,యూపి స్కూల్‌కు చెందిన జ్ఞానేశ్వర్,భారతి యుపి స్కూల్‌కు చెందిన నజీర్ భాష,జ్యోతి,టాలెంట్ యుపి స్కూల్‌కు చెందిన షణ్ముఖ,పావని,నేతాజీ యూపి స్కూల్‌కు చెందిన ఆంజనేయులు,వివేకానంద యుపి స్కూల్‌కు చెందిన మాదన్న,ఆర్‌విఆర్ పాఠశాలకు చెందిన రమీజాబీ తదితరులకు సన్మాణం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి,నగర మేయర్ బివై రామయ్య,స్థానిక ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, పార్లమెంట్ సభ్యులు సంజీవ్‌కుమార్,ఏపి అసోసియేషన్ వ్యవస్థాపకులు పుల్లయ్య,జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్యాగ్ పోయిందని వన్‌టౌన్ స్టేషన్‌లో ఫిర్యాదు

- 24 గంటల్లో రికవరీ చేసిన పోలీసులు

**నంద్యాల క్రైం, అక్టోబరు 8, ప్రభాతవార్త:** బ్యాగ్ పోయిందని చల్లా సుజాత అనే మహిళ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు సిఐ రామకృష్ణ, ఎస్ఐ సుబ్బ రామిరెడ్డి బృందంతో సిసి కెమెరాల ద్వారా గుర్తించారు. వివరాల్లోకి వెళ్లితే హైదరాబాద్ నుండి నంద్యాలలో జగజ్జననీ గుడి వద్ద తన కోడలి వద్దకు శనివారం రా త్రి 9.30 నూనెపల్లె వద్ద గల సాయికృష్ణ హోటల్ వద్ద వన్‌టౌన్ స్టేషన్ పరిదిలోని జగజ్జననీ గుడి వద్దకు ఆటో మాట్లాడుకుంది ఆటో దిగి కొద్దిసేపటి తరువాత బ్యాగ్ కనబడలేదని తెలుసుకొని వన్‌టౌన్ పోలీసులను సంప్రదించారు. బ్యాగ్‌లో సెల్‌ఫోన్, డబ్బులు, రెండు తులాల బంగారుతో కూడిన బ్యాగ్ పోయిందని పోలీసులకు వివరించారు. ఉన్నతాధికారుల అదేశాల మేరకు ఎస్ఐ సుబ్బరామిరెడ్డి తన సిబ్బంది సహాయంతో ఫిర్యాదు ఆటో ఎక్కిన స్థలం నుండి ఆటో దిగిన ఇంటివరకు సిసి కెమెరాలను పరిశీలించారు. తద్వారా ఫిర్యాదు ఎక్కిన ఆటోను కనుగొని ఆటో డ్రైవర్‌తో మాట్లాడి డ్రైవర్ వద్ద నుండి బ్యాగ్‌ను తీసుకున్నారు. పోగొట్టుకున్న అతితక్కువ సమయం లో బ్యాగ్ అందజేసినందుకు బాధితురాలు సుజాత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిఒక్కరు ప్రాముఖ్యతను గుర్తించి వ్యాపార సముదాయాలకు, అపార్టుమెంట్లకు ప్రైవేట్ కార్యాలయాలకు సిసి కెమెరాలను అమర్చుకోవాలని విలువైన ఆస్తులు, వస్తువులను కాపాడుకోగలని ఎస్ఐ తెలిపారు.



# వెంకట ప్రసాద్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



**పెద్దకడబూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** ఏపి ప్రైవేట్ స్కూల్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో 2023 విద్యా సం,నికి గాను ప్రకటించిన ఉత్తమ జిల్లాస్థాయి ఉపాధ్యాయ అవార్డు మండల కేంద్రమైన పెద్దకడబూరులోని రెయిన్‌బో స్కూల్‌లో పనిచేస్తున్న ఎం.వెంకట ప్రసాద్‌కు వరించింది. ఆదివారం కర్నూలులోని ఇండస్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ఉపాధ్యాయుడు వెంకట ప్రసాద్‌కు అందజేశారు. అవార్డు అందుకున్న ఉపాధ్యా యుడిని దుశ్శాలువా, పూలమాలతో కరస్పాండెంట్ గోవింద్‌రెడ్డి అభినందించారు. అలాగే సహచర ఉపాధ్యాయులు కూడా వెంకట ప్రసాద్‌కు అభినందనలుతెలిపారు.

# పుస్తక నిక్షిప్త కేంద్రాల కార్యనిర్వాహకుల స్వచ్ఛగ్రంథాలయ కార్యక్రమం



**బనగానపల్లెరూరల్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక శాఖ గ్రంథాలయం నందు ఆదివారం పుస్తక నిక్షిప్త కేంద్రాల కార్యనిర్వాహకుల ద్వారా స్వచ్ఛగ్రంథాలయం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. బనగానపల్లె గ్రంథాలయాధి కారి జె.బషీర్ అహమ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బనగానపల్లె పరిధిలోని బీడీసీ కార్యనిర్వాహకులందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం బనగానపల్లె మండలంలోని ఇల్లూరుకొత్తపేట బీడీసీగా పనిచేస్తున్న కార్యనిర్వాహకుడు వై.మదన్‌మోహన్‌రెడ్డి ఇటీవలే రోడ్డు ప్రమాదానికి గురై అకాల మరణం చెందారు. ఈ మేరకు ఈ బీడీసీలందరూ మదన్‌మోహన్‌రెడ్డి అకాల మరణానికి సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని వారు కోరుకున్నారు. మదన్‌మోహన్‌రెడ్డి బీడీసీగా చక్కగా విధులు నిర్వహించేవారని అలాంటి వ్యక్తి ఈ రోజు మనమధ్య లేకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు శ్రీరాములు, కోవెలకుంట్ల గ్రంథాలయాధికారి పి.రాఘవరెడ్డి, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటు వేస్తే పొరపాటున ఈ తప్పు చేయకండి

**కోవెలకుంట్ల, అక్టోబరు 8, ప్రభాతవార్త**



పాము కాటు వేస్తే పొరపాటు నాటు వైద్యము కోసం ప్రయత్నించకుండా వీలైనంత త్వరగా అసుపత్రికి తరలించాలని వైద్యలు చెబుతున్నారు. పాము కాటుకు గురి అయినప్పుడు ముందుగా ఏం చేయాలి ఏ తప్పులు చేయకూడదు అనేది ప్రతి వ్యక్తి తప్పక తెలుపసుకోవాలి ఇది ప్రమాదకర సమయంలో ఉపయోగపడతుతుంది. ప్రస్తుత కాంలో ఎలాంటి పాము కాలుకైన చికిత్స అందుబాటులో ఉంది. అయిన్నప్పటికి ప్రపంచ వ్యాప్తంగా పాము కాటుకు గురై లక్షలాది మంది ప్రఫాలు కోల ్పతున్నారు. ప్రతి సంవత్సరము ప్రపంచవ్యాప్తంగా సుమారు 5మిలియన్ల పాము కాటు కేసులున్నాయి. అద్యయనాలు అంచనా వేస్తున్నాయి. వీరితో 81000నుండి 138000 మంది మరణిస్తున్నారు. దాదాపు 400000 మంది ప్రజలు శాశ్వత వైకల్యము బలహీనతతో బాదపడుతున్నారు. ఒ నివేదిక ప్రకారము 2019లో బారతదేశంలోపాముకాటు మరణాలసంఖ్య 54600 మనదేశానికి సంబందించిన వరకు ఛత్తీస్‌గడ్ ఉత్తప్రదేశ్ రాజస్థాన్‌లో అత్యదిక మరణాలు నమోదు అయ్యాయి. బారత దేశలో 300 కంటే ఎక్కువ జాతుల పాములు కనిపిస్తాయి వాటిలో ఉబారు 60విషజాతు ఉన్నాయిన తేలింది. చాలా సందర్బాల్లో మరణాలనికి కారణాలు కోబ్రాసాదారణ క్రేట్, రస్సెల్ప్స్ వైపరు అయితే ఏ పాము కరిచిందో తెలిస్తే చికిత్స చేయడము చాలా సులభము అవుతుంది. ప్రపంచ అరోగ్య సంస్థ నివేదిక ప్రకారముపాము కాటుకుగురైనా సకాలంలో సరైన వైద్యం అందిస్తే ప్రణాలతో బయటపడోచ్చు పాము కాటు గురైన వ్యక్తికి భరోసా ఇవ్వాలి పాము కాటుకు గురైన వ్యక్తుఉలు ముందుగా భయాందోళన కు గురి అవుతారు అవతలి వ్యఇక్తని భయపెట్టవద్దు మిమ్మున్ని కాటు వేసిన పాము విషం లేని కూడా కావోచ్చు కాని జాగ్రత్తగా ఉండటం చాలా ముఖ్యం పాము కాటుకు గురైన వ్యక్తికి వైద్యసాయం లబించేయే వరకు వీలైనంత వరకు కొన్ని రక్షణ చుర్యలు తీసుకోవాలి డబ్యుహెచ్‌వో అంటున్నారు. దీని ప్రకారము పాము కాటుకు గురైన వ్యక్తినిముందుగా అసుపత్రికితరలించే యత్నాము చేయాలి. ఒక వేళ కరిచిన పామును శరీరానికి అతుకొని ఉంటే దానిని తొలగించాలి. అయితే కర్రతో కొట్టడము వటంఇ చేయరాదు. కరిచిన ప్రదేశంలో వస్త్రాన్ని తొలగించాలి. విషం ప్రవాహం జరుగకుండా కరిచిన ప్రదేశానికి కొంచేం పైబాగములో క్లాత గానీ దారముతో గానీ గట్టిగా కట్టాలి. పాము కాటు వేసిన ప్రదేశంలోఉంగాలుకంకణాలు కాల్లకడియాలు, పట్టీలు ఉంటే తీసేయాలి. ఎంతటి విషపూరితమైన పాము అయిన్నప్పటికి కాటు వేసిన వెంటనే ఎవరూ ప్రానాలు కోల్పరు. బాదిత వ్యక్తినివెంటనే అసుపత్రిుఇతరలించాలి, తీవ్రమైన నొప్పినిని అనుభవిస్తున్నట్లతే తాత్కాలికంగా పారాసెటిల ఇవ్వచ్చున్నారు. పాముకాటు గురైన వ్యఇక్తని స్ట్రెచర్‌పై ఎడమ వైపున పడుకోబెట్టాలని సూచించారు. మొత్తం మీద పాము కాటుకు గురైన వ్యక్తులను నాటు వైద్యుల వద్దకు తీసుకుని వెళ్లకుండా వెంటనే అసుపత్రికి తరలించాలని వైద్యలు చెబుతున్నారు.

# చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారు

- టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి



**బేతంచెర్ల, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి పై సైకో జగన్ ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసుల నుండి కడిగిన ముత్యంలా బయటకు వస్తారని భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో ఇచ్చిన హామీలన్ని రాబోయే ప్రభుత్వంలో చేసి చూపుతారని టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి అన్నారు. ఆదివారం నగర పంచాయతీ పరిధిలోని హనుమాన్‌నగర్‌లో చంద్రబాబు అక్రమ కేసును నిరసిస్తూ బాబుతో నేను భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాలను ఆదివారం స్థానిక నాయకులు ఆవుల రామకృష్ణ, ఆవుల రాజ్‌కుమార్, చింతకాయల విజయ్‌కుమార్‌లతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు పై ప్రస్తుత ప్రభుత్వం ఎన్ని కు ట్రలు పన్నినా 2024లో టీడీపీ విజయం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్‌కు గ్యారెంటీలో ఇచ్చిన అన్ని హామీలను తప్పక నెరవేర్చే సత్తా ఉన్న నాయకుడు చంద్రబాబు అన్న విషయాన్ని ప్రతిఒక్కరు గుర్తించాలన్నారు. అనంతరం కాలనీలోని మహిళలు, యువకులు పార్టీ శ్రేణులతో కలిసి బాబుతో నేను బాబుతో మేము సైతమంటూ మద్దతు తెలుపుతూ నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీలోని టీడీపీ నాయకులు తిమ్మరాజు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# ఏపీ కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ



**కర్నూలుకలెక్టరేట్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** ఉమ్మడి కర్నూలు జిల్లాలో పనిచేస్తున్న ఏపీ కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీని ఏర్పాటు చేయడం జరిగిందని ఏపీజేఏసీ అమరావతి జిల్లా చైర్మన్ గిరి కుమార్‌రెడ్డి తెలిపారు. కర్నూలు జిల్లాలో ఉన్నటువంటి కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల మహాసభలో కర్నూలు కలెక్టరేట్ ప్రాంగణంలోని రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ భవన్‌లో ఉమ్మడి కర్నూలుజిల్లా స్థాయి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల మహాసభ జరిగింది. ఈ సభకు గిరి కుమార్‌రెడ్డి, అల్లం సురేష్ బాబులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సభను ఉద్దేశించి గిరికుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్క కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఐకమత్యంతో ముందుకు సాగి ప్రభుత్వాన్ని మెప్పించి సమస్యలను పరిష్కరించుకోవాలని ఉద్యోగులందరు సంఘటితం కావాలని తెలిపారు. తక్కువ వేతనానికి ప్రభుత్వ శాఖల్లో ఏళ్ల తరబడి పనిచేస్తున్నా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు అభద్రతాభావంతో పనిచేస్తున్నారని వారికి ఉద్యోగభద్రత కల్పించి వారి జీవితాల్లో వెలుగు నింపాలని ఈ ప్రభుత్వాన్ని కోరారు. నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏపీజేఏసీ అమరావతి ముందుంటుందని తెలిపారు. ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్‌బాబు మాట్లాడుతూ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు ఇచ్చి ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని తెలిపారు.

**నూతన కమిటీలు ఏర్పాటు :** ఉమ్మడి కర్నూలు జిల్లా ఔట్‌సోర్సింగ్ మహాసభలో కర్నూలు, నంద్యాల జిల్లాలకు సంబంధించి ఏపీ కాంట్రాక్ట్ మరియు ఔట్స్‌సోర్సింగ్ ఉద్యోగుల నూతన జేఏసీ జిల్లా కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన కమిటీ మెంబర్స్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ జేఏసీ నాయకులు మస్తాన్, రాముడు, నాగరాజు, దాసన్న, శివనాయక్, అమీదాబీ, నెల్లూరు జిల్లా జేఏసీ కార్యదర్శి రాజేష్, అన్నమయ్య జిల్లా జేఏసీ చైర్మన్ చంద్రశేఖర్‌రావు, ఉమ్మడి కర్నూలు జిల్లాలోని వివిధ శాఖల ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# అమ్మవారి సన్నిధానంలో పుట్టినరోజు వేడుక జరుపుకోవడం నా అదృష్టంగా భావిస్తా

- ప్రముఖ తమిళ నిర్మాత రాజ్‌కుమార్ సేతుపతి



**కర్నూలు రూరల్, అక్టోబరు 8, ప్రభాతవార్త :** వెంకాయపల్లె ఎల్లమ్మ అమ్మవారి సన్నిధానం తన 67వ పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానని ప్రముఖ తమిళ నిర్మాత రాజ్‌కుమార్ సేతుపతి అన్నారు. తన జన్మదినం పురస్కరించుకుని ప్రముఖ తమిళ నిర్మాత రాజ్‌కుమార్ సేతుపతి ఆలయ పునర్నిర్మాణానికి దాదాపు రూ.2కోట్లు విరాళం అందచేశారు. ఈ సందర్బంగా ఆలయ చైర్మన్ బేతం కృష్ణుడు ఆలయ పునరి ్నర్మాణ దాత రాజ్‌కుమార్ సేతుపతికి ప్రత్యేక ఆహ్వానం పలికి ఆలయంలో అమ్మవారికి అభిషేకం, నూతన వస్త్రాలు అలంకరించడం, పంచామృతాభిషేకం, పరిమళ సుగంధంతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్బంగా ఆలయ చైర్మన్ బేతం కృష్ణుడు మాట్లాడుతూ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి రూ.2కోట్ల విరాళం ఇచ్చిన రాజ్‌కుమార్ సేతుపతి నిండు నూరేళ్ల ఆరోగ్యంగా, ఐశ్వర్యంతో వారి కుటుంబం చల్లగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. వేలు కాదు..లక్షలు కాదు..కోట్లలో అమ్మవారికి ఆలయ పునర్నిర్మాణానికి విరాళం ఇచ్చిన దాత రాజ్‌కుమార్ జన్మదినం సందర్బంగా చైర్మన్ కార్యాలయం నందు కేక్‌కట్ చేసి ఆయన జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు వెంకటేశ్వర్లు, ఎల్లరాజు, దేవాదాయ శాఖ సిబ్బంది సాయికుమార్, గార్గేయపురం గోవర్ధన్, వైసిపి నాయకులు శిల్పి మహేష్, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**పత్తికొండ, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** సీఎం సహాయ నిధి చెక్కులు పేదలకు వరంలాంటిందని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే ఇంటి వద్ద తలారి మస్తాన్, బోయ ఆదిలక్ష్మి, హరిజన బజారిలకు ప్రభుత్వం నుంచి వచ్చిన సీఎం సహాయ నిధి చెక్కులను ఆమె వారికి అందజేశారు. గత రెండు సంవత్సరాల క్రితం విద్యుత్‌షాక్‌తో మృతి చెందిన, రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే చొరవతో బాధితులకు ఈ చెక్కులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఏడిఈ భగవాన్‌దాసుకు ఆత్మీయ సన్మానం



**జూపాడుబంగ్లా, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

భాద్యతతో ప్రజల కోసం పనిచేసే అధికారులకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని, విద్యుత్ శాఖకు ఎడిఈ భగవాన్‌దాసు చేసిన సేవలు మరవ లేనివని పలువురు వ్యక్తులు కొనియాడారు. విద్యుత్ శాఖలో 35 సంవత్సరాలు వివిధ క్యాడర్లలో పనిచేసిన భగవాన్‌దాస్ ఎడిఈగా విధులు నిర్వహిస్తూ స్వచ్ఛంధ పదవీ విరమణ పొందిన సందర్బంగా ఆదివారం స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్లో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అంకిత భావంతో పనిచేసే అధికారులను ప్రజలు వారి సేవలను గుర్తుంచుకుంటారన్నారు. భగవాన్‌దాసు ఎక్కడ విధులు నిర్వహించినా రైతులు, విద్యుత్ వినియోగదారుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించాడన్నారు. సన్మాన సభలో భగవాన్‌దాసు దంపతులకు డిస్కం ప్రసిడెంట్ ప్రసాద్, రాష్ట్ర విద్యుత్ శాఖ ఎసిసి ఎస్‌టి ఉద్యోగుల సంఘం ప్రసిడెంట్ శివకుమార్‌లతో పాటు ఈఈ, ఎడిఈలు, ఎఈలు, విద్యుత్ శాఖ సిబ్బంది, ప్రజాప్రతినిథులు, నాయకులు, రైతులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎడిఎ ఆశోకరత్నం, డిప్లొమా ఇంజనీరింగ్ ప్రసిడెంట్ రామ సుబ్రమణ్యం, ఈఈ ఓబులేసు, రాష్ట్ర విద్యుత్ శాఖ ఎస్‌సి ఎస్‌టి ఉద్యోగుల సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ బెలగళ్ ఉశేన్, విద్యుత్ శాఖ ఎస్‌సి ఎస్‌టి సంఘం నాయకులు, ఎడిఈలు ఆంథోని, ఇమ్మానియేల్, రిటైరేడ్ ఎడిఈ రామసుబ్బారెడ్డి, ఎఈ రామాచారి, ఆత్మకూరు, నందికొట్కూరు, కర్నూలు విద్యుత్ సబ్ డివిజన్లకు చెందిన విద్యుత్ ఉద్యోగులు, బందుమిత్రులు పాల్గొన్నారు.

# 21న మంత్రాలయానికి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే రాక



**కర్నూలుకలెక్టరేట్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** అక్టోబర్ 21వ తేదిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మరియు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మంత్రాలయంలో నిర్వహించే భారీ బహిరంగసభకు హాజరవుతున్నట్లు కర్నూలు జిల్లా డీసీసీ అధ్యక్షులు ఎం.సుధాకర్‌బాబు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ గత సంవత్సరం జోడో యాత్ర ప్రారంభించి కర్నూలు జిల్లాలో ప్రవేశించి సంవత్సకాలం అయిన సందర్భంగా ఈనెల 21న భారీ బహిరంగసభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే జాతీయ నాయకులు, రాష్ట్ర ముఖ్య నాయకులు కూడా హాజరవుతున్నట్లు తెలియజేశారు. ఆదివారం మంత్రాలయం నియోజకవర్గం ఇన్‌చార్జ్ కె.బాబురావుతో కలిసి హెలిప్యాడ్ ప్రాంతాన్ని మరియు సభ జరుగు ప్రాంతాన్ని పరిశీలించడం జరిగిందని ఈ కార్యక్రమంలో మంత్రాలయం ఇన్‌చార్జ్ బాబురావు, కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు ఎన్.సి.బజారన్న, ఆదోని కో ఆర్డినేషన్ కమిటీ మెంబర్ బి.నీలకంఠప్ప, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాల కరపత్రికలు విడుదల



**పత్తికొండ, అక్టోబరు 8, ప్రభాతవార్త :** పత్తికొండ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే దసరా ఉత్సవాల కరపత్రాలను ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి సన్నిధిలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఈర్లదిన్నె రమేష్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్బంగా ఈర్లదిన్నె రమేష్ మాట్లాడుతూ శరన్నవరాత్రుల మహోత్సవం ఈ నెల 15వ తేదీన ప్రారంభమై 26వరకు కన్యకా పరమేశ్వరి దేవాలయంలో జరుగుతాయన్నారు. భక్తులు ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజగుప్త రాధా, కృష్ణ, చిత్రల లక్ష్మీనారాయణ, ఇలూరు విశ్వనాథ్, బొంతుల సుబ్రమణ్యం, చెక్క లక్ష్మీనారాయణ, పోతగంటి రమేష్‌బాబు, నాగరాజు, ఈరన్న, శెట్టిచిట్టెం, వీరేష్, డైరెక్టర్ విశ్వనాథ్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# 'రైతులందరూ ఈకేవైసీ పూర్తి చేసుకోవాలి'

**కొలిమిగుండ్ల, అక్టోబంబీ 8, ప్రభాతవార్త :**



మండలంలోని వివిధ గ్రామాల్లో ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతులందరూ తప్పనిసరిగా ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని కొలిమిగుండ్ల మండల వ్యవసాయాధికారి బి.జ్యోతి వెల్లడించారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో మొత్తం 3000వేల మంది రైతులు ఈకెవైసీ పూర్తి చేసుకోవాల్సి వుండగా, 2040మంది రైతులు ఇప్పటి వరకు ఈకేవైసీ పూర్తి చేసుకున్నారని ఆమె తెలిపారు. మిగిలిన 940మంది రైతులు కూడా ఈకేవైసీ త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. మండలంలోని అయా గ్రామాల రైతు భరోసా కేంద్రాల్లో ఈకేవైసీ చేయించుకోవాలని తెలిపారు. ఈకేవైసీ చేసుకోక పోతే పిఎం కిసాన్ నిధులతో పాటు ఇతర ప్రభుత్వ పథకాలు రైతులకు లభించడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం వుందని అన్నారు. ఖరీఫ్ పంటలు సాగు చేసిన రైతులందరూ అక్టోబరు-10లోపు తప్పనిసరిగా ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని ఏఒ బి.జ్యోతి వెల్లడించారు.

# పది మందిపై కేసు నమోదు

**ఆదోనిటౌన్, అక్టోబర్08, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణంలోని ఎమ్మిగనూరు రోడ్డులో గ్రానైట్ దుకాణదారుడు అశోక్‌పై దాడి చేసినందుకు గ్రానైట్ వ్యాపారస్థులు పది మందిపై కేసులు నమోదు చేసినట్లు త్రీటౌన్ సీఐ నరసింహరాజు ఆదివారం విలేకరులకు తెలిపారు. గ్రానైట్ బండలు తక్కువ ధరకే అమ్ముతున్నాడని ఎమ్మిగనూరు రోడ్డులోని గ్రానైట్ దుకాణ యజమాని అశోక్‌పై వ్యాపారస్థులు వడ్డే మల్లి, మార్కండేయ, ఆసీఫ్, హుసేన్, మురళితో పాటు మరో ఐదు మంది దాడి చేశారన్నారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

# అరెస్టుకు నిరసనగా ఇంటింటికి కరపత్రాలు పంపిణి



**నంద్యాల విద్య, అక్టోబరు 8, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా నంద్యాల పట్టణంలో రాష్ట్ర బిసిసెల్ అధికార ప్రతినిధి బి గోవిందనాయుడు అధ్వర్యంలో అక్రమ అరెస్టును నిరసిస్తు ఇంటింటికి కరపత్రాలు పంపిణి చేశారు. చంద్రబాబు నాయుడు అరెస్టు అయి 30 రోజులు దాటినప్పటికి ఈ సైకో ప్రభుత్వం విడుదల చేయకపోవడం దారుణమన్నారు. స్కిల్ డెవలప్‌మెంటు కేసులో ఎలాంటి అధారాలు లేకపోయినప్పటికి అరెస్టు చేసిన తరువాత అధారాల కోసం అధికారులు వెతకడం విశేషం అన్నారు. 10వ వార్డులో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణికి ప్రజల నుంచి స్పందన బాగ లభించింది. మిగతా వార్డుల్లో కూడ ఈకార్యక్రమాన్ని చేపట్టాలని టిడిపి నాయకులు కోరుతున్నారు. బాబు అరెస్టుతో వైసీపీ పార్టీ పతనం ప్రారంభం అయిందన్నారు. ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో వైసీపీ పార్టీ పేద ప్రజలకు పెనుభారం మోపిందన్నారు. కార్యక్రమంలో 10వ కార్యకర్తలు ఖాజా, అల్తాప్, ఫరూక్, అప్సర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# బదిరీ విద్యార్థులకు ఐఎంఏ అధ్వర్యంలో హెల్త్‌కార్డులు

-ఉచితంగా క్రీడాపరికరాలు పంపిణి



**నంద్యాల విద్య, అక్టోబరు 8, ప్రభాతవార్త:**

బదిరీ విద్యార్థులను సమాజంలో వారు ఒక భాగమేనని వారి తక్కువ అంచనా వేయకూడదని వారిలో గొప్ప మేధస్సు తనం ఉందని ఐఎంఏ రాష్ట్రశాఖ అధ్యక్షులు డా.గుర్రాల రవికృష్ణ పేర్కొన్నారు. ఆదివారం అయ్యలూరు మెట్ట ప్రాంతంలో ఉన్న నవజీవన్ బదిరీ పాఠశాలలో అంతర్జాతీయ లయన్స్ సేవా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. లయన్స్‌క్లబ్ సభ్యులు పోసిన సుబ్బరావు, గౌరినాథ్‌ల సౌజన్యంతో అధ్యక్షులు పిట్టం వెంకటసుధాకర్‌రెడ్డి, కార్యదర్శి సోమేశ్వర నాగరాజు, కోశాధికారి మామిళ్ళ పల్లె నాగరాజుల అధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బదిరీ విద్యార్థులు తమ లోపాన్ని అధిగమించి క్రమశిక్షణతో అంకితభావంతో పట్టుదలతో కృషిచేస్తే గొప్ప వ్యక్తులు కావడానికి అవకాశం ఉందని పాఠశాల వ్యవస్థాపకులు ఫాదర్ మర్రెడ్డి, సిస్టర్ తంగంలు పేర్కొన్నారు. లయన్స్‌క్లబ్ నిర్వాహకులు మాట్లాడుతూ ఈపాఠశాలకు భవిష్యత్తులో మంచి సహకారం అందిస్తామన్నారు. ఐఎంఏ అధ్వర్యంలో విద్యార్థులకు హెల్త్‌కార్డులు అప్లయి చేస్తామన్నారు. పాఠశాల విద్యార్థులు చిత్రలేఖనంలో, నృత్యంలో మంచి ప్రావీణ్యత కలిగి ఉన్నారని క్రీడల్లో కూడ రాణించాలని కోరారు. విద్యార్థులకు క్రీడాపరికరాలను పంపిణి చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మావతి, నిర్వాహకులు భాస్కర్, రాజశేఖర్‌తో పాటు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మారునీళ్ల చెలిమ ఆలయాన్ని సందర్శించిన ఎస్ఐ

**బనగానపల్లె, అక్టోబర్8, ప్రభాతవార్త:** బనగానపల్లె పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రముఖ శైవక్షేత్రం యాగంటి సమీపంలో గల పార్వతి అమ్మవారి మారునీళ్ల చెలిమి ఆలయాన్ని బనగానపల్లె ఎస్ఐ వీరాంజనేయులు మరియు ఆయన సిబ్బంది ఆదివారం సందర్శించారు. యాగంటిక్షేత్రంలో వెలసిన శ్రీ ఉమామహేశ్వరఅమ్మవారు రుతుక్రమం మాపుకునేందుకు మారునీళ్ల చెలిమి వద్దకు వస్తుందని ప్రతీతి. అందుకు భక్తులు యాగంటిక్షేత్రంతోపాటు మారునీళ్ల చెలిమను కూడా దర్శిస్తుంటారు. భక్తులు వస్తున్నందున ఇది ఆలయానికి కాస్త దూరంగా ఉన్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎస్ఐ అక్కడ నిర్వాహకులకు తగు ఆదేశాలు జారీ చేశారు. మారునీళ్ల చెలిమ నిర్వాహకులు రాంమోహన్‌రెడ్డి, రామకృష్ణారెడ్డిలతో ఎస్ఐ మాట్లాడి తగు సమాచారం తెలుసుకున్నారు. ఎలాంటి సంఘటనలు ఎదురైనా తక్షణమే తమకు దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరిస్తామని ఎస్ఐ తెలియజేశారు. ఎస్ఐ వీరాంజనేయులు బృందం అక్కడే ఉన్న అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.



# కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

**పత్తికొండ, అక్టోబరు 8, ప్రభాతవార్త**



కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని ఏపి రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పి రామచంద్రయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక చదువుల రామయ్య భవనంలో రైతుసంఘం అధ్యక్షులు ఎం కారన్న అధ్యక్షతన ఆఫీస్ బేరర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రామచంద్రయ్య మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగుచేసిన పంటలు సరైన వర్షాలు లేక ప్రధాన పంటలన్నీ ఎండిపోయి రైతులు తీవ్ర కరువుకు గురయ్యారని ప్రభుత్వం క్షేత్రస్థాయిలో కరువు నష్టాన్ని అంచనా వేసి ఎకరాకు రూ.40వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై ఏపి రైతుసంఘం ముందుంటుందని రైతు సోదరులు పార్టీలకతీతంగా కలిసి ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతుసంఘం నియోజకవర్గ కార్యదర్శి పెద్ద ఈరన్న, సిపిఐ మండల కార్యదర్శి డి రాజాసాహెబ్, మద్దికెర మండల కార్యదర్శి నాగరాజు, రైతుసంఘం నాయకులు హనుమప్ప, సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, ఉమాపతి, పులికొండ, మాదన్న, గుండు భాష తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వ పతనం మొదలైంది

- టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి



**మంత్రాలయం, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టుతో వైసిపి ప్రభుత్వ పతనం మొదలయ్యిందని టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి అన్నారు. ఆదివారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా కోసిగి క్లస్టర్-6 యూనిట్, బూత్ ఇంఛార్జ్‌లు చేపట్టిన రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా తిక్కారెడ్డి మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయించడం, బూతులు మాట్లాడడం తప్ప ప్రజలకు ఏమీ చేయలేక పోయారన్నారు. చంద్రబాబు ఓ విజన్ ఉన్న నాయకుడన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ఓడిపోవడం ఖాయమన్నారు. చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టడం జగన్ తుగ్లక్ పాలనకు నిదర్శనమన్నారు. కావున రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రాబాబును, ఎంఎల్‌ఏగా నన్ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమమంలో టిడిపి రాష్ట్రకార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, తెలుగు యువత నాయకులు దివాకర్‌రెడ్డి, బాపురం సుధీర్‌రెడ్డి, చెన్నబసప్ప, వెంకటపతిరాజు, చావడి వెంకటేష్, చంద్ర, అశోక్‌రెడ్డి, విజయరామిరెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, నాగేష్, వట్టెప్ప నరసింహులు, యోబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి



**బనగానపల్లె, అక్టోబర్8, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని సంక లాపురం గ్రామానికి చెందిన ఈశ్వరయ్య ఆచారి ఉరఫ్ సూరయ్య ఆచారి(52) ఆదివారం విద్యుత్‌షాక్‌తో మృతి చెందాడు. బనగానపల్లె ఎస్ఐ వీరాంజనే యులు తెలిపిన వివరాల మేరకు మృతుడు కమ్మరి పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నార న్నారు. యనకండ్ల గ్రామంలో మృతుడు తీసుకున్న బంకు రేకులను స్వగ్రామమైన సంకలాపురానికి తీసుకువెళ్లేందుకు యనకండ్ల గ్రామానికి వచ్చాడని తెలిపారు. ఈ రేకుల తరలింపు క్రమంలో ప్రమాదవశాత్తూ రేకుల పైన ఉన్న ప్రధాన సప్లయ్ వైర్లకు తగిలి విద్యుత్‌షాక్‌తో ఈశ్వరయ్య ఆచారి మృతి చెందాడన్నారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారని తెలిపారు. కుమారుడు సురేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బనగానపల్లె ప్రభుత్వాసుపత్రికి తరించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కర్ణాటక మద్యం పట్టివేత



**ఆస్పరి, అక్టోబరు 8, ప్రభాతవార్త**

అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యం పట్టుకున్నట్లు ఎస్ఐ వరప్రసాద్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. శిరుగుప్ప నుండి అక్రమంగా తరలిస్తున్న 32 కర్ణాటక మద్యం బాక్సులు పట్టుకున్నట్లు తెలిపారు. ఇందులో 3072టెట్రా ప్యాకెట్లు ఉన్నాయన్నారు. హొళగుందకు చెందిన ఈడిగ నాగరాజును అరెస్టు చేసి, కర్ణాటక మద్యం, ఒక బొలోరో వాహనం సీజ్ చేసినట్లు తెలిపారు. శీహెడ్‌కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళ వున్నారు.

## నేడు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం

**నంద్యాల, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయం వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో సోమవారం జరిగే స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టరు టి రాహుల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ఉదయం 9.30 గంటలకు అయా శాఖల అధికారులు, అయా శాఖలకు సంబంధిత అధికారులు సమాచారంతో హాజరుకావాలన్నారు. జిల్లాలోని డివిజన్, మండల, మున్సిపాలిటిల్లో నిర్వహించే స్పందన కార్యక్రమాలు జరుగుతాయని జాయింట్ కలెక్టరు పేర్కొన్నారు.

## బిసిల జనగణనపై ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్న తీరు అసమంజసంగా ఉంది..!

- టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ



**ఆదోని రూరల్, అక్టోబరు 8, ప్రభాతవార్త**

బిసిల జనగణనపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వ్యవహరిస్తున్న తీరు అసమంజసంగా ఉందని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ అన్నారు. ఆదివారం మండగిరిలోని ఆమె స్వగృహం నందు ఆమె మాట్లాడుతూ బిసిల జనగణనపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వ్యవహరిస్తున్న తీరు అసమంజసంగా ఉందని, దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ముందే టిడిపి శాసనసభలో బిసి జనగణనపై తీర్మాణం చేసిందన్నారు. బిసిల జనగణనపై సిఎం జగన్ ఎందుకు శ్రద్ద పెట్టలేదని ప్రశ్నించారు. ఢిల్లీ పర్యటనలో బిసి జనగణన గురించి ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. బీహార్‌లో అక్కడి రాష్ట్ర ప్రభుత్వం జనగణన మొదలుపెట్టి పూర్తి చేస్తే ఏపిలో మాత్రం బిసిలపై అక్రమ కేసులు, వేధింపులతో జగన్‌రెడ్డి మునిగి తేలుతున్నారని కృష్ణమ్మ విమర్శించారు. బిసి సబ్ ప్లాన్‌తో 139 కులాలకు టిడిపి సమన్యాయం చేస్తే జగన్ బడ్జెట్‌లో కేటాయించిన నిధులను దారి మళ్లించారన్నారు. ఈ ప్రభుత్వంలో ఏ ఒక్క కులానికి కూడా కార్పొరేషన్ లోన్‌లు రాలేదని ఆరోపించారు. తెదేపా అధికారంలోకి రాగానే బిసి జనగణన చేపట్టి బిసిల అభివృద్ధికి బాటలు వేస్తామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, వడ్డేమాన్ గోపాల్, మాజీ ఎంపిపి మురళీ, ముస్లిం మైనార్టీ నాయకుడు సాదిక్‌వలి, వెంకటరమణగౌడ్, గిరిధర్, బాబుంావు, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## సైకో పాలనలో రాష్ట్రం అంధకారంలోకి పోయింది

- అక్రమ కేసులకు ఏవరు బెదరరు



**నంద్యాల, అక్టోబరు 8, ప్రభాతవార్త:** గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో వైసీపీ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సైకో పాలనకు అంతిమ గడియలు వచ్చాయని ఈప్రభుత్వాన్ని బంగాళఖాతంలో పడేసేందుకు ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ప్రజలు ఎదురుచుస్తున్నారని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం 26వ రోజు రిలేనిరాహారదీక్షలో పాల్గొని ప్రసంగించారు. శాలివాహన సంఘ నాయకులు వెంకటేశ్వర్లు, శ్రీదేవి, గురుదేవి, నాగభూషణం, పట్నం రాముడు, లక్ష్మన్న, బాజారప్ప, తులసి రాముడు, బాలుడు తదితరులు పాల్గొన్నారు. దూదేకుల ఫెడరేషన్ మాజీ చైర్మన్ డా. బాబన్ దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంటు కేసులో ఎలాంటి అధారలు లేకపోయిన అరెస్టు చేసి మానసికంగా వేధిస్తున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టుతో రాష్ట్రంలోనే కాకుండా దేశంలోని రాష్ట్రాలతో పాటు ప్రపంచ దేశాల్లో కూడ ఆయనకు లభిస్తున్న మద్దతు చూసి వైసీపీ నాయకుల్లో గుబులు రేగుతుందన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టిడిపి పార్టీ అధికారంలోకి రావడం తధ్యమన్నారు. ప్రజల దృష్టిని మళ్లించడానికే ఈ అక్రమ కేసులు పెట్టారని నేటితో సమాప్తం అవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో శాలివాహన సంఘం సభ్యులు పాల్గొన్నారు. సాయంత్రం 5 గంటలకు మాజీ ఎమ్మెల్యే భూమా నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు.

## ఉపాధి కల్పించడంలో తీవ్రంగా విఫలమైన ప్రభుత్వం : టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి



**మంత్రాలయం, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న ప్రజలకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమయ్యిందని టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి విమర్శించారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో కోసిగి మండలం నేలకోసిగి గ్రామానికి చెందిన సుమారు 50 కుటుంబాలు టెంపో వాహనాలలో తెలంగాణ రాష్ట్రానికి వలస వెళుతుండడంతో గమనించిన తిక్కారెడ్డి వాహనాలను ఆపి వలస వెళుతున్న కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా తిక్కారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాలు లేవు, రైతులు సాగుచేసిన పంటలు పండలేదు. రాష్ట్రంలో కరువు తాండవిస్తోంది. జగన్ ముఖ్యమంత్రి అయితే వర్షాలు వస్తాయని చెప్పిన వైసిపి నాయకులు ఇప్పుడు వారి తలలు ఎక్కడ పెట్టుకుంటారో చెప్పాలంటూ ప్రశ్నించారు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం రాష్ట్రంలోని రైతులను, ప్రజలను ఆదుకునే ందుకు ఉపాధి కల్పించి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులకు నష్ట పరిహారం మంజూరు చేయాలని కోరారు. టిడిపి-జనసేన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రజలకు వలసలు నివారించి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. వీరివెంట టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా..!

- బలవంతంగా పార్టీలో చేర్పించారు.: అజీజ్



**పెద్దకడబూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పెద్దకడబూరుకు చెందిన దయ్యాల అజీజ్ మూడు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే ఆదివారం తానుచేరిన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు అబ్దుల్ అజీజ్ ఆదివారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దకడూరుకు చెందిన కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు బలవంతంగా కాంగ్రెస్ పార్టీలో చేర్పించారని మైనార్టీ మండల అధ్యక్ష పదవి కూడా ఇవ్వడం జరిగిందన్నారు. తాను వైసిపి పార్టీలోనే ఉంటే బాగుంటుందని ఇకనుండి వైసిపి పార్టీతోనే కొనసాగుతున్నట్లు చెప్పారు. తన రాజీనామా పత్రాన్ని కర్నూలు ఐఎన్‌టియుసి జిల్లా కార్యాలయానికి పంపడం జరిగిందన్నారు. ఈ విషయంలో వైసిపి నాయకులు తనను అపార్థం చేసుకోకుండా పార్టీలో సముచిత స్థానం కల్పించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి పార్టీ విజయానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

## మంత్రి జయరాంకు మాతృవియోగం





**ఆలూరు, అక్టోబరు 8, ప్రభాతవార్త :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాంకు మాతృవియోగం జరిగింది. తన తల్లి శారదమ్మ(79) ఆదివారం ఆలూరులో మరణించారు. ఈ ఘటనతో మంత్రి కుటుంబంలో విషాదచాయలు అలముకు న్నాయి. గతంలో గుమ్మనూరు గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఆమె ఎనలేని సేవలు అందించారు. స్వ గ్రామం గుమ్మనూరులో శారదమ్మ దహన సంస్కారాలు నిర్వహించారు. మంత్రి తల్లి మృతి వార్త తెలుసుకున్న ఆలూరు నియోజకవర్గంలోని వివిధ పార్టీల నాయకులు, ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ వైకుంఠం మల్లికార్జున చౌదరి, సీనియర్ నాయకులు దేవేంద్రప్ప, చిప్పగిరి జడ్‌పిటిసి విరుపాక్షిలు గుమ్మనూరుకు వెళ్లి శారదమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ముగిసిన వన్యప్రాణి వారోత్సవాలు



**మహానంది, అక్టోబరు 8, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా ఈనెల 2 నుంచి 8 వరకు వన్యప్రాణి వారోత్సవాలు నిర్వహించినట్లు డిప్యూటి రేంజ్ అధికారి హైమావతి తెలపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వన్యప్రాణులను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. పర్యావరణం, అడవులను చెట్లను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వారోత్సవాల్లో భాగంగా పాఠశాల విద్యార్థులతో ఫారెస్టు బంగ్లా నుంచి ర్యాలీగా మహానంది టెంపుల్ వరకు నినాదాలు చేస్తు ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎఫ్‌డిఓ ప్రతాప్, ఫారెస్టు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలి



**ప్యాపిలి అక్టోబరు8 ప్రభాతవార్త :** వైకాపా అధినేత వైఎస్. జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని ఏపిఐఐసి డైరెక్టరు బోరెడ్డి పుల్లారెడ్డి, జడ్పిటిసి శ్రీరామ్‌రెడ్డిలు కోరారు. స్థానిక కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ డోన్ నియోజకవర్గంలో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి కోట్లాది రూపాయల నిధులతో చేస్తున్న అభివృద్ధి పనులను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించాలని తెలిపారు. రానున్న ఎన్నికలలో జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమానికి వైకాపా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. నిరంతరం ప్రజా సంక్షేమం, అభవృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న వైఎస్. జగన్మోహన్‌రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావడం ఖాయమనే ధీమాను వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలను వాలంటర్ల వ్యవస్థ ద్వార ఇంటింటికి వెళ్ళి లబ్దిదారులకు అందిస్తున్న ముఖ్యమంత్రిని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ సమావేశంలో మార్కెట్‌యార్డు చైర్మన్ నారాయణమూర్తి, ఉప సర్పంచ్ గద్దం భువనేశ్వరరెడ్డి, సోసైటి చైర్మన్ బోరెడ్డి రామచంద్రారెడ్డి, రాజా మురళి, గండికోట రామాంజనేయులు, జంగం చంద్రశేఖర్, బోరెడ్డి క్రిష్ణారెడ్డి , బోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పలుకుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బుడ్డా



**బండిఆత్మకూరు, అక్టోబరు 8, ప్రభాతవార్త:** మండలంలోని నారాయణపురం గ్రామంలో ఇటీవల మరణించిన కంచర్ల రఘు, వెంకటేశ్వర కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి పరామర్శించారు. అనంతరం ప్రకాశం జిల్లా వినుకొండ వద్ద వైకాపాల గుండాల చేతిలో దాడికి గురైన నారాయణ కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. నారాయణతో చరవాణిలో మాట్లాడారు. నారాయణ బుడ్డాతో మాట్లాడుతూ ఈరోజు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యానని తిరిగి పాదయాత్ర చేపడతానని రాజమండ్రి సెంట్రల్ జైలు వద్దకు వరుకు పాదయాత్ర చేపడతానని తెలిపారు. ఆ తరువాత సంతజూటూరులో అనారోగ్యంతో మృతి చెందిన టిడిపి కార్యకర్త నామ వెంకటపతి మృతదేహానికి నివాళ్ల అర్పించారు. ఈకార్యక్రమంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు కంచర్ల సురేష్‌రెడ్డి, నందిపాటి నరసింహారెడ్డి, లాయర్ కృష్ణారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, కంచర్ల మనోహర్ చౌదరి, తాటికొండ బుగ్గరాముడు, పాల శంకర్, తెదేపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి, జనసేన కూటమికి ప్రజలు బ్రహ్మారథం పట్టడానికి సిద్దంగా ఉన్నారు



**పత్తికొండ, అక్టోబరు 8, ప్రభాతవార్త :** టిడిపి, జనసేన కూటమికి ప్రజలు బ్రహ్మారథం పట్టడానికి సిద్దంగా ఉన్నారని టిడిపి ఇంచార్జ కెఈ శ్యాంబాబు, జనసేన నాయకులు సిజి రాజశేఖర్‌లు అన్నారు. జనసేన-టిడిపి పొత్తులో భాగంగా జనసేన పార్టీ ఆద్వర్యంలో భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సర్కిల్ నుండి నాలుగు స్థంబాల కూడలి వరకు జనసేన నాయకులు పెద్దసంఖ్యలో ర్యాలీగా బయలుదేరి దీక్షలో కూర్చున్న టైలర్ అసోసియేషన్ నాయకులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్బంగా సిజి రాజశేఖర్ మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబునాయుడుని అక్రమ అరెస్టు చేయడం సబబు కాదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఎ1 ముద్దాయిగా ఉన్నందున మిగిలిన వారందరిని కూడా ఏ1 ముద్దాయిలుగా చూపించాలనే ఉద్దేశ్యం తప్ప మరొకటి కాదని తెలియజేశారు. 2024లో జనసేన పార్టీ టిడిపి పార్టీ పొత్తులో భాగంగా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పత్తికొండ నియోజకవర్గంలో జనసేన-టిడిపి ఆద్వర్యంలో భారీ మెజార్టీతో విజయం సాధిస్తామన్నారు. జనసేన, టిడిపి నాయకులు కష్టపడి పనిచేసి అధికారాన్ని స్థాపిద్దామన్నారు. జనసేన నాయకులు కరణం రవి, గల్లా రామచంద్ర, నాయకల్ బాబ్జి, పులిశేఖర్, నూర్ భాషా, గద్దల రాజు, అజయ్, వడ్డే వీరేష్, పెరవలి భాష, రమేష్, నాగేశ్వరరావు, భాస్కర్, నరేష్, రెడ్డి పొగ నాగరాజు, సోమరాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బూత్‌లెవల్ అధికారుల ఇంటింటి సర్వే



**బనగానపల్లె, అక్టోబర్8, ప్రభాతవార్త:** బనగానపల్లె తహసీల్దార్ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు బూత్ లెవల్ అధికారులు ఆదివారం బనగానపల్లె పట్టణంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఫారం-7 అప్లికేషన్లు అనగా మృతులు, నివాస ప్రాంతం వదిలిపోయినవారు మరియు రెండుమార్లు ఎంట్రీ ఉన్న తదితర వాటి పై విచారణ చేపట్టారు. ఆర్ఐ రాఘవేంద్రరావు మాట్లాడుతూ బనగానపల్లె పట్టణం నందు ఎన్నికలకు సంబంధించిన ఫారం-7కు తొలగింపుల గురించి వచ్చిన అర్జీలను బూత్‌లెవల్‌లో అధికారులు మరియు సూపర్‌వైజర్లు ద్వారా ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఆయా కుటుంబాల వారిని విచారించి వారి స్టేట్‌మెంట్ తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పుల్లయ్య, బూత్ లెవల్ అధికారులు లక్ష్మిదేవి, శాంతకుమారి, ఈశ్వర్ రెడ్డి, మనోహర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను నిట్టనిలువునా ముంచేసిన వైసీపీ ప్రభుత్వం

- దీక్షల్లో పాల్గొన్న రైతు సోదరులకు మద్దతు తెలిపిన బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లెరూరల్, అక్టోబర్8, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తూ బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని స్థానిక టీడీపీ కార్యాలయం నందు ఆదివారం రైతు సంఘం నాయకుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున సామూహిక రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షల్లో పాల్గొన్న రైతుసోదరులకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్ బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ ఇప్పటికే దాదాపు 28 రోజుల నుంచి ఈ దీక్షలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగానే నేడు రైతు సోదరులు స్వచ్ఛందంగా వచ్చి ఈ దీక్షలో పాల్గొనడం హర్షించదగ్గ విషయమని వారిని అభినందించారు. ఈ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల పక్షపాతి అని చెప్పుకుంటూనే రైతులను నిట్టనిలువునా ముంచేశారన్నారు. జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతులు వారి పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని హామీ ఇచ్చి అలాగే వారు పండించిన పంటలకు ఇన్‌పుట్ సబ్సిడీ కూడా ఇస్తామని మోసపూరిత హామీలనుఇచ్చి నేడు వాటన్నింటిని విస్మరించడం జరిగిందన్నారు. కొత్తగా రైతన్నలకు మోటర్లకు మీటర్లు బిగించే కార్యక్రమం కూడా చేపట్టడం చాలా దారుణమన్నారు. గత టీడీపీ ప్రభుత్వం రైతులకు వారికి అవసరమయ్యే ఎరువులు, విత్తనాలు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందించేదని నేడు ఈ వైసీపీ ప్రభుత్వంలో రైతులను పట్టించుకోకుండా గాలికి వదిలేశారన్నారు. అదే విధంగా రైతన్నల భూములను కూడా ఈ వైసీపీ నాయకులు వదలడంలేదని ప్రతిఒక్క రైతు వారియొక్క పొలం సర్వేనంబర్ ఆన్‌లైన్‌లో చెక్ చేసుకోవాలని అలాగే ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని రైతులకు తెలియజేశారు. అలాగే ప్రతిఒక్కరు ఓటర్ వెరిఫికేషన్ ఖచ్చితంగా చూసుకోవాలని ఆమె తెలిపారు. లేనిపక్షంలో మీ ఓట్లు మాయమయ్యే అవకాశం ఉందని కనుక ప్రతి ఒక్క ఓటరు వారి ఓటు మీకు సంబంధించిన జాబితాలో ఉందోలేదోనని చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చంద్రబాబు నాయుడు స్కిల్‌డెవలప్‌మెంట్‌లో అవినీతికి పాల్పడ్డారని ఈ వైసీపీ ప్రభుత్వం, సీఐడీ అధికారులు అభియోగం మోపడం జరిగిందన్నారు. ఆయన ఒకవేళ అవినీతికి పాల్పడి ఉంటే వారు ఆధారాలతో ఎందుకు నిరూపించలేకపోతున్నారో వారికే తెలియాలన్నారు. స్కిల్‌డెవలప్‌మెంట్ ద్వారా ఎంతో మంది యువకులు ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారని వారు తమ భార్య పిల్లలతో ఆనందంగా ఉన్నారని ఆమె తెలియజేశారు. ఈ స్కిల్‌డెవలప్‌మెంట్‌లో ఉద్యోగాలు సంపాదించినవారు ఆ రూ. 371కోట్లు మేం చెల్లిస్తామని చెప్పడం చాలా సంతోషించదగ్గ విషయమని ఆమె కొనియాడారు. కేవలం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉమ్మడి తెలుగురాష్ట్రాల్లో లక్షల కోట్లు ప్రజాధనాన్ని లూటీచేసి 16 నెలలు జైలులో ఉండడం జరిగింది. ఇప్పుడు తప్పుడు కేసులు పెట్టి చంద్రబాబు నాయుడును కూడా జైలులో ఉంచాలనే ఉద్దేశ్యంతోనే అలాగే ఆయన ప్రతిష్టకు భంగం కలిగించాలనే ఈ వైసీపీ నాయకులు ఇలాంటి దురాగతాలకు పాల్పడుతున్నారన్నారు. ఏది ఏమైనా నారా చంద్రబాబు నాయుడు ఒక మచ్చలేని మనిషిగా జైలు నుంచి త్వరలోనే విడుదలవుతారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. అనంతరం దీక్షల్లో పాల్గొన్న రైతు సోదరులకు బీసీ ఇందిరారెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సోదరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అడవుల సంరక్షణ.. అందరి బాధ్యత..!

**బనగానపల్లె, అక్టోబర్8, ప్రభాతవార్త:**

అడవుల సంరక్షణ అందరి బాధ్యత అని, వన్యప్రాణుల సంరక్షణ పై నంద్యాల జిల్లా అటవీశాఖ అధికారి ఐఎఫ్ఎస్ వినీత్ కుమార్, బనగానపల్లె ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మురళీకృష్ణ, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు సుబ్బయ్యల ఆదేశాల మేరకు బీట్‌ఆఫీసర్ ఉసేన్ వలి ఆదివారం మండలంలోని మాదాసుపల్లె గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా బీట్‌ఆఫీసర్ కె. ఉసేన్ వలి మాట్లాడుతూ మాదాసుపల్లెతోపాటు చాలా గ్రామాల్లో ఎర్రమలకొండల పరిసరా ప్రాంతాల్లో ఉన్నాయని తెలిపారు. ఈ కొండల్లో చెట్లు, జంతువులు క్రమేపీ అంతరించిపోతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. మనం అడవులను కాపాడుకుంటే అవి మనల్ని కాపాడతాయని తెలిపారు. చెట్లను నరికవద్దని వనాలను అభివృద్ధి చేయాలని అలాగే తమకు సహకరించాలని ఆయన కోరారు. అడవులను అభివృద్ధి చేస్తే అడవులల్లో జంతుసంపద మనుగడ సాగిస్తాయని లేకుంటే జంతుసంపద అంతరించిపోతుందని తెలిపారు. విద్యార్థులు కూడా ప్రతిఒక్కరు చెట్ల ఆవశ్యకతను గుర్తించి అడవుల పరిరక్షణతోపాటు వారి పరిసరాల్లో చెట్లను పెంచాలని సూచించారు. చెట్లు ప్రగతికి మెట్లు అన్నారు. చెట్ల వలన వర్షాలు కురుస్తాయని, తాగునీటి ఇబ్బందులు తీరుతాయాన్నారు. ఈ ప్రాంతంలో వర్షాలు సరిగా కురవడంలేదని, రైతులు కూడా వర్షాల కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తాగునీటి ఇబ్బందులను అధికారులు గుర్తు చేశారు. తమకు ఎర్రమలకొండ పరిసర గ్రామాల ప్రజలు సహకరించాలని ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతోపాటు విద్యార్థులు, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

